

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

గురువారం 25 మే 2023 పేజీలు : 04




## పేదలకు నాణ్యమైన ఉచిత వైద్యం అందించడమే సీఎం జగన్ ప్రభుత్వ లక్ష్యం..: మంత్రి ఉషాశ్రీ చరణ్

**కళ్యాణదుర్గం, మే 24 ప్రభాతవార్త**

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పేదలకు ఉచిత వైద్యం అందించడమే సీఎం వైఎస్ జగనన్న లక్ష్యం అని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషాశ్రీ చరణ్ అన్నారు. బుధవారం కళ్యాణదుర్గం ప్రభుత్వ ఆసుపత్రిలో నూతన ఆపరేషన్ థియేటర్‌ను, రిన్యూ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభించారు. పేదలకు నాణ్యమైన వైద్యం అందించడం కోసం సీఎం జగనన్న నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. అనంతరం బాల్య వివాహాల నిర్మూలన అవగాహన ర్యాలీలో పాల్గొన్న అనంతరం ఆసుపత్రిలో పిల్లల వార్డును పరిశీలించారు. సదుపాయాలపై అక్కడున్న రోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, ఆసుపత్రి సిబ్బంది, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

← మినరల్ వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న మంత్రి ఉషాశ్రీ చరణ్

# యాజమాన్యాల ఖాతాల్లో కాకుండా విద్యార్థుల తల్లిదండ్రుల ఖాతాల్లోకే నగదు బదిలీ

**- జగనన్న విద్యాదీవెన నగదు జమ - జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి**



మాట్లాడుతున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి



వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, అధికారులు

**అనంతపురం కలెక్టరేట్, మే 24 ప్రభాతవార్త**

తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నుండి బుధవారం ఉదయం జగనన్న విద్యాదీవెన పథకం కింద జనవరి – మార్చి 2023 త్రైమాషికానికి సంబంధించి పూర్తి ఫీజు రియంబర్స్‌మెంట్‌ను విద్యార్థుల తల్లుల ఖాతాల్లో బటన్ నొక్కి జమ చేసే కార యక్రమంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుండి ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, జెడ్‌పిచైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, ట్రైనీ కలెక్టర్ కుశల్‌జైన్, మేయర్ వసీం, డిప్యూటి మేయర్ వాసంతిసాహిత్య, అడిషనల్ ఎస్‌పి హనుమంతు, ఏడిసిసి బ్యాంకు చైర్‌పర్సన్ లిఖిత, ఆర్టీసి రీజనల్ చైర్‌పర్సన్ మంజుల, సిడబ్ల్యుసి చైర్‌పర్సన్ మేడా రామలక్ష్మి, వక్ఫ్‌బోర్డు చైర్మన్ రిజ్వాన్, కార్పోరేటర్ సైఫుల్లా, సాంఘిక సంక్షేమశాఖ డిడి విశ్వమోహన్‌రెడ్డి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి అన్నాదొర, జిల్లా బిసి సంక్షేమ అధికారి ఖుష్బూకొఠారి, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ఎస్‌ఎండి రఫీ, కళాశాలల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జగనన్న విద్యాదీవెన పథకం కింద 35,056 మంది విద్యార్థులకు సంబంధించి 31,576 మంది తల్లుల ఖాతాల్లో 29.25 కోట్లు జమ చేయడం జరిగిందన్నారు. కళాశాలల ఫీజులు గతంలో నేరుగా మేనేజ్‌మెంట్ ఖాతాలకు జమ చేయడం జరిగేదని కానీ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం తల్లుల ఖాతాల్లో జమ చేస్తోందన్నారు. విద్యాదీవెన లాంటి పథకాలను ఉపయోగించుకుని తల్లిదండ్రులు పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని, బాల్య వివాహాల వంటి దురాచారాలకు దూరంగా వుండాలన్నారు. తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించి పిల్లల అభివృద్ధికి దోహదపడాలని విజ్ఞప్తి చేశారు. జెడ్‌పిచైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ యువత కనే కలల సాకారంలో జగనన్న ఎప్పటికి అండగా వుంటారన్నారు. అందులో ఎస్‌సి సంక్షేమం కింద 186 మంది విద్యార్థులు ఉండగా 185 మంది తల్లుల ఖాతాల్లో 0.26 కోట్ల రూపాయల లబ్ది కలిగిందన్నారు. ఎస్‌టి సంక్షేమం కింద 1707 మంది విద్యార్థులు వుండగా 1,511 మంది తల్లుల ఖాతాల్లో 1.21 కోట్ల రూపాయల లబ్ది కలిగిందన్నారు. అలాగే బిసి సంక్షేమం కింద 21,296 మంది విద్యార్థులు వుండగా 18,965 మంది తల్లుల ఖాతాల్లో 16.17 కోట్లు లబ్ది కలిగిందన్నారు. కాపు సంక్షేమం కింద 2,213 మంది విద్యార్థులు వుండగా 2,077 మంది తల్లుల ఖాతాల్లో 1.99కోట్లు లబ్ది కలిగిందన్నారు. ఈబిసి కింద 5577 మంది విద్యార్థులు ఉండగా 5,131 మంది తల్లుల ఖాతాల్లో 6.55 కోట్ల లబ్ది కలిగిందన్నారు. ముస్లిం మైనార్టీ కింద 3968 మంది విద్యార్థులకు గాను 3606 మంది తల్లుల ఖాతాల్లో 2.99 కోట్ల రూపాయల లబ్ది కలిగిందన్నారు. క్రిస్టియన్ మైనార్టీ కింద 109 మంది విద్యార్థులు వుండగా 101 మంది తల్లుల ఖాతాల్లో 0.086 కోట్ల రూపాయల లబ్ది కలిగిందన్నారు. జగనన్న విద్యాదీవెన పథకం కింద అందిస్తున్న లబ్దిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. పేద కుటుంబాల విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసిస్తున్న వారందరికి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయానికి కలెక్టర్‌తో పాటు ప్రజాప్రతినిధులు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి అభినందనలు తెలిపారు.

# బిసిల అజెండాతో ముందుకు వెళ్తున్నాం



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు

**- అమరావతి రాజధానిపై చిత్తశుద్ధితో పని చేస్తున్నది బిజెపినే**
**- మైనార్టీ రిజర్వేషన్లతో బిసిలకు నష్టం చేకూరుతోంది**
**- బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు**

**అనంతపురం సిటీ, మే 24 ప్రభాతవార్త**

రాష్ట్రంలో బిసిల హక్కుల సాధన కోసం బిసిల అభ్యున్నతి కోసం బిసి అజెండాతో బిజెపి ముందుకు వెళ్తోందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు స్పష్టం చేశారు. నగరంలోని ఒక ప్రైవేట్ హోటల్‌లో బుధవారం ఆయన జిల్లా నేతలతో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో బిసి కార్పోరేషన్ల ద్వారా బిసిలకు చేకూరిన అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆర్థిక అభివృద్ధి కోసమై కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన 10వేల కోట్ల ఆర్థిక ప్యాకేజీలలో బిసి కార్పోరేషన్లకు ప్రత్యేకంగా నిధులు విడుదల చేసి ఆర్థిక బలోపేతంచేయాలని ఆయన సూచించారు. అంతేకాకుండా బిసి కార్పోరేషన్ల ద్వారా హాస్టళ్లకు కోడిగుడ్ల, నిత్యవసర సరఫరాల వంటి కాంట్రాక్టులను బిసి కార్పోరేషన్ ద్వారాచేపట్టడం వల్ల బిసి కార్పోరేషన్లు బలోపేతం అయ్యే అవకాశం ఉందన్నారు. అదే విధంగా మైనార్టీల కోసం ప్రత్యేకంగా రిజర్వేషన్లు అమలు చేయడం వల్ల బిసిలకు నష్టం చేకూరుతోందన్నారు. రాష్ట్రంలో కడపతోపాటు పలు ప్రాంతాల్లో బిసిలకు రిజర్వేషన్లు అయిన స్థానాల్లో మైనార్టీలకు అవకాశం కల్పించారని, తద్వారా బిసిలకు రాజకీయ ప్రాధాన్యత తగ్గిందని ఆయన అన్నారు. బిసిలకు జరుగుతున్న అన్యాయాన్ని సవరించాలని మైనార్టీలను సంతృప్తి పరిచేందుకు బిసిలకు అన్యాయం చేయడం తగదన్నారు. అలాగే సంచార జాతుల కుల గణన చేపట్టి అట్టడుగు వర్గాల అభ్యున్నతికి నిధులు విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అమరావతి రాజధాని ఉండాలన్న భావనతో రాష్ట్రంలోని పార్టీలు ఆందోళనలు పోరాటాలు చేస్తున్నాయన్నారు. అయితే అమరావతి రాజధానిపై కమిట్‌మెంట్‌తో పని చేస్తున్నది భారతీయ జనతాపార్టీ మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు. అమరావతి ప్రాంతానికి పలు ప్రాంతాల నుంచి గ్రీన్ ఫీల్డ్ హైవేల ఏర్పాటు, ప్రత్యేక రైలు ఏర్పాటు, కడప, కర్నూలు నుంచి విమానాలు ఏర్పాటు ద్వారా రవాణా సౌకర్యాలు పెంపొందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. అదే విధంగా పలు కేంద్ర సంస్థల కార్యాలయాల నిర్మాణానికి ఇప్పటికే భూ సేకరణ కూడా పూర్తి చేయడం జరిగిందని, స్థానిక పార్టీలు రాజధానిని అభివృద్ధి చేసి ఉంటే కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణం పూర్తి చేసి ఉండేదన్నారు. రాష్ట్రంలో ఇళ్లనిర్మాణానికి 50వేల కోట్లు, ఉపాధిహామీకి రూ.51వేల కోట్లు కేటాయించడం జరిగిందని, కేంద్రం నుంచి రాష్ట్రానికి విడుదలైన నిధులపై ప్రత్యేకంగా కరపత్రాలను ముద్రించి ఇంటింటికీ పంపిణీ చేస్తామన్నారు. అవినాష్‌రెడ్డి అరెస్టుల జాప్యంపై సిబిఐని అడగాలని, రాజకీయ పార్టీల పరిధిలో సిబిఐ పని చేయదని, సిబిఐ స్వతంత్ర్య ప్రతిపత్తి కలిగిన సంస్థ అని గుర్తించాలని ఆయన పేర్కొన్నారు. బిజెపి బలోపేతంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో పర్యటించి స్థానిక నేతలతో సమావేశాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. విలేకర్ల సమావేశంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు, అనంతపురం పార్లమెంట్ కన్వీనర్ కనంపల్లి చిరంజీవిరెడ్డి, పార్టీ నేతలు లలిత్‌కుమార్, అంకాల్‌రెడ్డి, సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న విద్యాదీవెనను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి





ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షిస్తున్న శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, విద్యార్థులకు మెగా చెక్‌ను అందిస్తున్న దృశ్యం

**శ్రీసత్యసాయి జిల్లా, మే 24, ప్రభాతవార్త ప్రతినిధి**


రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వం అందిస్తున్న జగనన్న విద్యాదీవెన పథకాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు సూచించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లో తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నుండి బుధవారం జగనన్న విద్యాదీవెన క్రింద జనవరి, ఫిబ్రవరి, మార్చి 2023 త్రైమాసికానికి సంబంధించిన మొత్తాలను జమ చేసేకార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని పుట్టపర్తిలోని కలెక్టరేట్‌నుండి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు ఎ.రమణారెడ్డి, ఎంపిపి రమణారెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ తుంగోఒబుళపతి, సాంఘిక సంక్షేమ శాఖ డిడి శివరంగ ప్రసాద్, బిసి వెల్ఫేర్ శాఖ అధికారి నిర్మల జ్యోతి, ట్రైనీ డిప్యూట ఈకలెక్టర్‌లు మధులత, భవానీ శంకరి, ఆయా శాఖల అధికారులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. జిల్లా వ్యాప్తంగా ఈ పథకం క్రింద 31,675 మంది విద్యార్థులకు 29,006 మంది తల్లుల ఖాతాలకు రూ.25.33 కోట్లు జమ చేయడం జరిగిందని శ్రీ సత్యసాయిజిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. అందులో ఎస్‌సి సంక్షేమం క్రింద 141 మంది విద్యార్థులకుగాను, 140 మంది తల్లుల ఖతాలో రూ.21.73 లక్షలు, ఎస్‌టి 2,141 మంది విద్యార్థులకు 1915 మంది తల్లుల ఖాతాకు రూ.1.58 కోట్లు, బిసి 19295 మంది విద్యార్థులకు గాను ,17,588 మందితల్లుల ఖాతాల్లోకి రూ.14.66 కోట్లు, కాపు సంక్షేమంక్రింద 2,872 మంది తల్లులై 2676 మంది ఖాతాలలోకి రూ.2.36 కోట్లు, ఈబిసి 3,768కి 3,522మంది తల్లుల ఖతాకు రూ.4.21కోట్లు, ముస్లిం మైనారిటీ క్రింద 3,429 మంది తల్లులు 3,140 మంది ఖాతాలకు రూ.2.25 కోట్లు, క్రిస్టియన్ మైనారిటీ క్రింద 29 మంది తల్లులు 26 మంది ఖాతాకు 2.44 లక్షల రూపాయలను జమ చేయడంజరిగిందన్నారు. ప్రతి త్రైమాసికంలో విద్యార్థులందరికీ లబ్ధి చేకూరుస్తూ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి నేరుగా తల్లుల ఖాతాలలోకి జగన్న విద్యాదీవెన మొత్తాలను జమచేస్తున్నట్లు కలెక్టర్ తెలియజేశారు. అనంతరం విద్యార్థులకు రూ.25.33 కోట్ల మెగా చెక్‌ను కలెక్టర్ పంపిణీ చేశారు.

# గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం

**- హాజరైన ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి - ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికిన నాయకులు**



కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి



పథకాల గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే

**యల్లనూరు, మే 24 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని కొత్తరూములు, కోటవీధిలో బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శింగనమల ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా ఎమ్మెల్యేకు వైకాపా నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందరికి అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. వృద్ధులు, వికలాంగులను ఆప్యాయంగా పలుకరిస్తూ ఫించన్లు అందుతున్నాయా అంటూ అడిగి తెలుసుకుంటూ ముందుకు సాగారు. కొంత మంది కాలనీలో తిరుగుతున్నప్పుడు సిసి రోడ్లు కావాలని డ్రైనేజి సమస్య వుందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఎమ్మెల్యే స్పందిస్తూ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగనన్న ఎంతో దృఢసంకల్పంతో రాష్ట్రాభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన గడపగడపకు మన ప్రభుత వ్యం కార్యక్రమం ప్రజాదరణ పొందుతోందన్నారు. ముఖ్యమంత్రి జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలు అయిన నవరత్నాలు తదితర అంశాలు ప్రజాదరణ పొందుతూ ప్రజల్లో జగనన్నపై నమ్మకం కుదిరించుకుంటూ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని పనిచేస్తున్నారన్నారు. కావునా మనమందరం బాగుండాలంటే జగనన్నను మళ్లీ 2024 ఎన్నికల్లో అధిక మెజార్టీతో గెలిపించుకోవాలని ఎమ్మెల్యే ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ రమాదేవి, ఎంపిడిఒ కొండన్న, జెడ్‌పిటిసి భోగాతి ప్రతాప్‌రెడ్డి, జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు ఈశ్వర్‌రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ అశోక్‌కుమార్‌రెడ్డి, సచివాలయం కన్వీనర్ ప్రభాకర్‌రెడ్డి, సర్పంచు పెద్దఒబులమ్మ, ఎంఇఒ చంద్రశేఖర్, ట్రాన్స్‌కో ఎఇ పద్మనాభరెడ్డి, పంచాయతీ జెఇ నరేంద్ర, హౌసింగ్ ఎఇ సుప్రజ, ఐకెపి ఎపిఎం ముత్యాలప్ప, వైకాపా నాయకులు చిన్నఒబులేసు, జాఫర్, మూర్తి, రమణ, ఆంజనేయులు పాల్గొన్నారు.

# పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలు పాటించాలి

**- హిందూపురం, పరిగిలో పరిశ్రమలను పరిశీలించిన జిల్లా కలెక్టర్**





పరిశ్రమలను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు

**హిందూపురం టౌన్, మే 24 ప్రభాతవార్త**

పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలు పాటించాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు ఆదేశించారు. బుధవారం పరిగి మండలం కాలువపల్లి వద్ద గల నిషా డిజైన్ ప రి శ్ర మ ను, వి ూ ం ద ూ వ్ర ర ం పారిశ్రామికవాడలోని పలు పరిశ్రమలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమల్లో పనిచేసే కార్మికులు మాస్క్‌లు ధరించాలని, దీనిద్వారా దుమ్మూ దూళి నుండి రక్షణ లభిస్తుందన్నారు. పరిశ్రమల్లో ప్రభుత్వ నిబంధనల మేరకు భద్రతా ప్రమాణాలు వుండాలని, ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందుజాగ్రత్త చర్యలు తీసుకోవాలని పరిశ్రమల నిర్వాహకులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పెనుకొండ సబ్‌కలెక్టర్ కార్తీక్, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ చాంద్‌బాష, శంకర్‌రావు, స్థానిక అధికారులు, తదితరులు పాల్గొన్నారు.







02ATP27_02ATP27.qxd 24-05-2023 PM 10:38 Page 1



## బాల్యవివాహాలపై అవగాహన కల్పించి నివారించండి -ఎంపిడీఓ వెంకటనాయుడు


వెంకట్‌నాయుడు

**బ్రహ్మసముద్రం మే 24 ప్రభాతవార్త, :** మండల వ్యాప్తంగావున్న సచివాలయాల్లో అధికారులు బాల్యవివాహాలు అరికట్టడంలో ప్రజలకు అవగాహనకల్పించి బాల్యవివాహాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ఎంపిడీఓ వెంకటనాయుడు ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు.గ్రామాలలో అంగన్‌వాడి కార్యకర్తలు అశావర్కర్లు,మహిళా పోలీస్ సచివాలయ సిబ్బంది సర్పంచ్‌తో కలిసి గ్రామాలలో అవగాహన సదస్సుల ద్వారా పిల్లల తల్లితండ్రులకు అవగాహన కల్పించాలి బాల్యవివాహాల వలన త్వరగా గర్బందాల్చి పిల్లలు అనేక ఇబ్బందులకు గురౌతారని పెళ్ళి,సంసారంపై అవగాహనలేక కాపురాల్లో కలహాలు ఏర్పడతాయని తల్లి తండ్రులకు అవగాహనద్వారా బాల్యవివాహాలు అరికట్టే ప్రయత్నాలు అధికారులు చేపట్టాలని తెలియజేశారు

## చేతకాని ప్రభుత్వంకు 2024లో బుద్దిచెబుదాం -ఉమామహేశ్వరనాయుడు


సమావేశంలో మాట్లాడుతున్న ఉమా

**బ్రహ్మసముద్రం మే 24 ప్రభాతవార్త, :** చేతకాని ప్రభుత్వంకు 2024లో ఎన్నికల్లో భుద్దిచెబుదాం అని కళ్యాణదుర్గం తెదేపా ఇన్‌ఛార్జ్ ఉమా మహేశ్వరనాయుడు అన్నారు.మండలకేంద్రంలో తెదేపా మండల కన్వినర్ శ్రీరాములు అధ్యక్షతన ఏర్పాటుచేసిన ఇదేం ఖర్మ రాష్ట్రానికి ముగింపు కార్యక్రమంలో పాల్గోన్న ఉమాకు తెదేపా కార్యకర్తలు,నాయకులు పెద్ద ఎత్తున పాల్గోని గజమాలతో సత్కరించారు యన్‌టీఅర్ విగ్రహానికి పూల మాలవేసిన అనంతరం బ్రహ్మసముద్రంనుండి నంజాపురం సభా ప్రాంగణం వరకు కార్యకర్తలతో ర్యాలీతో వెళ్ళిన అనంతరం ఏర్పాటుచేసిన సభా ప్రాంగణంలో మాట్లాడుతూ తెదేపా హయాంలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి అయిందని వైసీపి నాలుగేళ్ళ పాలనలో అభివృద్ధి అన్నది కనిపించడంలేదని అన్నారు.నాలుగేళ్ళ పాలనలో ప్రజలు అసంతృత్తితో వున్నారని కళ్యాణ దుర్గంలో,గ్రామాలలో సరైన రోడ్లులేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.అనంతరం కన్వినర్ శ్రీరాములు మాట్లాడుతూ మండలంలో తెదేపా హయంలో డబ్బు సంపాదిచుకొని కార్యకర్తలను గాలికొదిలేసి కార్యకర్తల బాగోగులు, కార్యకర్తలను అదుకొంటు పార్టీని ఉందుకు సాగిస్తున్న ఉమా మహేశ్వరనాయుడు మీద బురదజల్లుతు పార్టీకార్యకలాపాలకు కార్యకర్తలను రాకుండా అడ్డుకుంటున్నా వారిమాటలను నమ్మవద్దఅని అన్నారు.కష్టపడి పనిచేసి కార్యకర్తలకు ఎప్పుడు తోడునీడగావున్న ఉమా అన్నను మనమందరం 2024 ఎన్నికల్లో అత్యదిక మెజార్టీతో గెలిపించుకోని తెదేపా పార్టీజండా ఎగురవేయాలని అన్నారు.నా పిలుపువిని ఇంత పెద్దఎత్తున గ్రామాలనుండి వచ్చిన కార్యకర్తలకు,నాయకులకు ధన్యవాదాలు తెలిపారు

## వివాహ వేడుకలకు హాజరైన ఉన్నం మారుతి చౌదరి

**కళ్యాణదుర్గం టౌన్, మే 24 ప్రభాతవార్త :** పట్టణంలోని మార్కెట్ యార్డులో జయం పురుషోత్తం కుమార్తె సంగీత వెడ్స్ షణ్ముఖనాథ్ వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదిస్తున్న టిడిపి యువనేత ఉన్నం మారుతి చౌదరి, శ్రీశైలం దేవస్థానం మాజీ ట్రస్టు బోర్డు సభ్యులు ఆర్.జి.శివశంకర్, కళ్యాణదుర్గం మండల కన్వీనర్ గోళ్ల వెంకటేషులు, రాష్ట్ర మాజీ లీడ్ క్యాప్ డైరెక్టర్ ఆవుల తిప్పేస్వామి, మాజీ సర్పంచు గాజుల శ్రీరాములు, క్లస్టర్ ఇన్‌చార్జ్ నాగరాజు, మండల ప్రధాన కార్యదర్శి ఆనంద్ చౌదరి, కళ్యాణదుర్గం నాయీ బ్రాహ్మణ అధ్యక్షులు మంగలి సుధాకర్, డిఎన్‌మూర్తి, మాజీ సర్పంచు గోవిందరెడ్డి, మాజీ మండల కన్వీనర్ పాల బండ్ల తిప్పరెడ్డి, మాజీ సర్పంచు రెండు సత్యనారాయణ, మాజీమండల కన్వీనర్ నాగిరెడ్డిపల్లి వెంకటేషులు, తిమ్మప్ప, నాగన్న, మాజీ సర్పంచు దండు వెంకటేషులు, దాసరి గోపి, సత్తి, గాజుల మారుతి, మాజీ డీలర్ ఈరన్న, ఇటుకల రామాంజినేయులు, సన్న లింగప్ప పాల్గొన్నారు.

## అప్పుల బాధ తట్టుకోలేక రైతు మృతి


మృతి చెందిన రైతు ప్రకాష్

**బెలుగుప్ప, మే 24 ప్రభాతవార్త :** మండల పరిధిలో గంగవరం గ్రామానికి చెందిన ప్రకాష్ (60) అప్పుల బాధ తట్టుకోలేక విషపుగులికలు మాత్రలు మింగి అపస్మారక స్థితిలో ఉండగా తన భార్య సరోజమ్మకు గుర్తించి వెంటనే కళ్యాణదుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ నుంచి మెరుగైన చికిత్స నిమిత్తం అనంతపురం కిమ్స్ సవేరా ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు పరిశీలించి అతడు మృతి చెందాడని తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం శవాన్ని తరలించారు. పోలీసుస్టేషన్‌లో కేసు నమోదు చేశారు.

## ప్రతిభా అవార్డుల ప్రదానోత్సవంను జయప్రదం చేయండి

**- ఫర్ ద పీపుల్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ డి.కాంచనగంగ డిఎస్ మూర్తి**


పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

**కళ్యాణదుర్గం, మే 24 ప్రభాతవార్త :** నియోజకవర్గం విద్యార్థులను ఉన్నత విద్య వైపు ప్రోత్సహించేందుకు తలపెట్టిన బృహత్ కార్యక్రమం ప్రతిభకు ప్రతిభా పురస్కారాలు ప్రధానోత్స వ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి అని ఫర్ ద పీపుల్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ డి.కాంచనగంగ డీఎన్ మూర్తిలు కోరారు. బుధవారం విశ్రాంతి ఉద్యోగులతో కలిసి ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవ పోస్టర్లు, ప్రచార రథంను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వచ్చే నెల జూన్ 4వ తేది ఆదివారం ఉదయం 10 గంటలకు వాసవి కళ్యాణమండపంలో నిర్వహించ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంతి ఉద్యోగుల అసోషియేషన్ ప్రెసిడెంట్ తిప్పేస్వామి, ప్రెసిడెంట్ శివప్రసాద్, చల్లా కిషోర్, ప్రకృద్దీన్, సిసిరెడ్డి, వనం ఆంజినేయులు, ప్రసాద్, వీరన్న, గోవింద్, లక్ష్మణ్, ఓబుగానపల్లి రాము, శ్రీనివాస్, టైలర్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న కాలనీలో పర్యటించిన గృహ నిర్మాణశాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్


కాలనీలో పర్యటిస్తున్న అధికారులు

**విడపనకల్లు, మే 24 ప్రభాతవార్త :** మండలంలోని గడేకల్లు గ్రామంలో వున్న జగనన్న లేఅవుట్‌లో అనంతపురం జిల్లా గృహ నిర్మాణశాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ కేశవనాయుడు పర్యటించారు. ఈ సందర్భంగా జగనన్న ఇళ్ల లబ్దిదారులతో మాట్లాడుతూ వివిధ దశల్లో వున్న ఇంటి నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని, బిల్లులు ఎప్పటికప్పుడు పడుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. కాలనీలో రోడ్డు నిర్మాణాలు త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. లబ్దిదారులకు సంబంధించి టెక్నికల్ సమస్యలను కూడా త్వరితగతిన పరిష్కరిస్తామని లబ్దిదారులకు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బ్రహ్మయ్య, ఉరవకొండ డిప్యూటి ఇంజనీర్ హనుమన్న, ఎంపిపి కరణం పుష్పావతి, జడ్‌పిటిసి హనుమంతు, విడపనకల్లు ఎఇ అనిల్‌కుమార్, విడపనకల్లు వైకాపా నాయకులు కరణం భీమిరెడ్డి, రెవెన్యూ గోవిందురెడ్డి, వర్క్‌ఇన్‌స్పెక్టర్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, జగనన్న లేఅవుట్ లబ్దిదారులు, పాల్గొన్నారు.

## మండలంలో జగనన్న కాలనీలను పరిశీలించిన జడ్పి సీఈఓ భాస్కర్‌రెడ్డి


వివరాలు తెలుసుకుటున్న జడ్పి సీఈఓ

**బెలుగుప్ప, మే 24 ప్రభాతవార్త :** మండల పరిధిలో సీర్తి, బెలుగుప్ప, తగ్గపర్తి గ్రామాల్లో జగనన్న లే ఔట్లను పరనిశీలించి త్వరగా త్వరగా ఇళ్లను పూర్తి చేయాలని, జూన్ 12న గృహ ప్రవేశం నిర్వవించడం జరంగుతుందని తెలిపారు. నాడు నేడు కింద చేపట్టిన పాఠశాలలను త్వరగా పూర్తి చేయాలని జెఈ సుధాకర్‌కు తెలియజేశారు. ఉపాధి పనులకు సంబంధించిన 100 రోజులకు కూలీలను ఏర్పాటు చేసి పని దినాలను కల్పించాలని సూచించారు. మండలంలో పని చేస్తున్న స్వచ్ఛ భారత్ కార్మికలకు జీతాలు లేక ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే ఎంపిడిఓకి 15వ ఆర్థికసంఘం వేతనాలు పడిన వెంటనే జీతాలను స్వచ్ఛభారత్ కార్మికులకు అందజేయాలని తెలిపారు. స్వచ్ఛభారత్ కార్మికులు కనీసం బ్లీచింగ్ పౌడర్, గ్లౌజులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వారు సీఈఓకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోఎండిఓ యాదవేంద్ర, ఈఆర్‌డిఓ మురళీ కృష్ణ, ఉపాధి ఏపిఎం కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## సోమువీర్రాజును కలసిన బిజేపి కంబదూరు మండల కన్వీనర్ చక్రవర్తి


సోమువీర్రాజును కలసిన దృశ్యం

**కంబదూరు,మే 24, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజేపి అధ్యక్షుడు సోము వీర్రాజును బుధవారం కంబదూరు బిజేపి మండల కన్వీనర్ చక్రవర్తి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్బంగా ఆయన జిల్లా అధ్యక్షుడు సందిరెడ్డి శ్రీనివాసులతో కలసి కంబదూరు మండలం రూర్బన్ మిషన్ పథకం కింద చేపట్టిన పనుల్లో కోట్ల రూపాయల్లో అవినీతి జరిగిందని సోము వీర్రాజు దృష్టికి తీసు కెళ్లారు. రూర్బన్ పథకంలో అవినీతికి పాల్పడిన వారిపై చర్యలు తీసు కునే విధంగా చూడాలని కోరారు.

## ఉత్సాహంగా జరుగుతున్న రక్షణ సువార్త ఉజ్జీవ సభలు

**కంబదూరు,మే 24,ప్రభాతవార్త:** మండల కేంద్ర ంలోని సీ అండ్ ఐ జి మిషన్ చర్చ్‌లో రక్షణ సువార్త ఉజ్జీవ సభలు రెండవ రోజు ఉత్సాహంగా జరుగుతున్నాయి.చర్చ్ వార్షికోత్సవ సందర్బంగా సువార్త సభలు ఏర్పాటు చేసినట్లు చర్చ్ నిర్వహకులు తెలిపారు.ఆ సువార్త సభలకు రెవరెన్ రాంబాబు,పాస్టర్ సువర్ణరాజు.పాస్టర్ ఎజ్రా ముఖ్య ప్రసంగికులుగా పాల్గొని. క్రైస్తవులకు క్రీస్తు బోధనలు వివరించారు.చర్చ్ సెక్రటరి ప్రభాకర్,పాస్టర్ జేమ్స్,సంఘ పెద్దలు జోషఫ్ రెడ్డి తదితరులు ముందుండి సభలను నడిపించారు.25వ తేది కూడా రక్షణ ఉడికలు జరుగుతాయని తెలిపారు.

## ఎంపీపీ ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం

**కంబదూరు,మే 24,ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ఎంపీడీఓ


సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశాన్ని బుధవారం ఎంపీపీ తిమ్మరాజమ్మ అధ్యక్షతన ప్రత్యేక అధికారి డిఈ రాజన్న అధ్వర్యంలో నిర్వహించారు.ఈ సమావేశంలో పాల్గొన్న అధికారులు వారి శాఖలపై నివేదికను చదివి వినిపించారు.ఎంపీపీ తిమ్మరాజమ్మ,జడ్పిటీసీ గుద్దెళ్ళ నాగరాజు మాట్లాడుతూ వేసవి కాలంలో గ్రామాల్లో మంచి నీటి కొరత లేకుండా అధికారులు చర్యలుతీసు కోవాలని ఆదేశించారు.ప్రధానంగా డ్రైనేజీ, రోడ్లు,తాగు నీరు మంటి మౌలిక సదుపాయాల సమస్యలపై సర్పంచ్‌లు, ఎంపీటీసీలు అధికారులను ప్రశ్నించారు.ప్రత్యేకంగా సమావేశంలో సిడిపిఓ వనజ అక్కమ్మ బాల్య వివాహాలు జరిగితే కలిగే నష్టాల గురించి అవగాహన కల్పించారు.ఈ సమావేశంలో ఎంపీడీఓ ఆంజనేయులు,రాష్ర డైరెక్టర్ బాబురెడ్డి,వైస్ ఎంపీపీ తిమ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న విద్యాకానుక కిట్లను పరిశీలించిన సీడి నరసింహారెడ్డి


జగనన్న విద్యాకానుక కిట్లను పరిశీలిస్తున్న దృశ్యం

**కంబదూరు,మే 24,ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ పాఠశాలలో నిల్వ ఉంచిన జగనన్న విద్య కానుక కిట్లను బుధవారం జిల్లా అధికారి ఆర్‌డిఎపీడి నరసింహారెడ్డి పరిశీలించారు. మండల వ్యాప్తంగా ఏయే తరగతులకు పాఠ్యపుస్తకాలు వచ్చాయి. ఇంకా ఏన్ని పుస్తకాలు రావాల్సి ఉందని సంబంధిత అధికారులను అడిగి పూర్తి వివరాలను తెలుసుకున్నారు.ప్రతి విద్యార్థికి కూడా ప్రభుత్వం అందిస్తు న్న విద్యా కానుక కిట్లు పంపిణి చేయాలని అయన అధికారులను అదేశించా రు.అయితే పాఠ్యపుస్తకాలను సంబందించి సరైన వివరాలు అధికారులు రికార్డులలో నమోదు చేయకపోవడంతో ఆయన కాస్త అసహనం వ్యక్తం చేశారు.అనంతరం వైఎస్ఆర్ క్రాంతి పథం(వెలుగు కార్యాలయం)లో వివో రికార్డులను పరిశీలించి ఆయన మహిళల పోదుపు సంఘాలు సక్రమంగా జరిగేవిధంగా చర్యలు తీసుకోవాలని వెలుగు సిబ్బందికి సూచించారు. పర్యటనలో భాగంగా ఆయన వెంట మండల విద్యాధికారి సాయి కృష్ణ,వెలెగు ఏపిఎం రాజశేఖర్ తదితర అధికారులు ఉన్నారు.

## జూన్ 7 లోగా ఇంటర్ ఫస్టియర్ చేరేందుకు అప్లై చేసుకోండి

**- మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రవికిరణ్**


స్కూల్ ప్రిన్సిపాల్ రవికిరణ్

**కనగానపల్లి, మే 24 ప్రభాతవార్త :** జూన్ ఏడో తేదిలోగా 2023-24 విద్యా సంవత్సరం ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశం కొరకు విద్యార్థిని, విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ రవికిరణ్ తెలిపారు. ఈ సంవత్సరం 10వ తరగతి పాస్ అయి ఇంటర్ మొదటి సంవత్సరం చేరే ఓసి, బిసి, ఈబిసి విద్యార్థులకు 200 ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు 150 రూపాయలు ప్రవేశ రుసుం చెల్లించాలని విద్యార్థులు ఆన్‌లైన్, ఇంటర్నెట్ ద్వారా అప్లై చేసుకోవాలని దరఖాస్తు చేసుకున్న ఫారాలను మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్‌కు అందజేయాలని ఆయన తెలిపారు. అలాగే మొదటి సంవత్సరం చేరే బాలికలకు హాస్టల్ సౌకర్యం కలదని, ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రవికిరణ్ కోరారు.

## వాలంటీర్ల సేవలు వెలకట్టలేనివి


**- ఎంఎల్‌సి మహమ్మద్‌ఇక్బాల్**


వాలంటీర్లతో ఎంఎల్‌సి

**హిందూపురం, మే 24 ప్రభాతవార్త**

వాలంటీర్లు ప్రజలకు అందిస్తున్న సేవలు వెలకట్టలేనివని ఎంఎల్‌సి, హిందూపురం వైకాపా ఇన్‌చార్జ్ మహమ్మద్‌ఇక్బాల్ అన్నారు. బుధవారం వాలంటీర్లకు వజ్ర రత్న సేవ అవార్డులను ఎంఎల్‌సి అందచేశారు. ఈ సందర్భంగా ఎంఎల్‌సి మాట్లాడుతూ వాలంటీర్లు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలకు చేర్చేందుకు ఎంతో కీలకంగా పనిచేస్తున్నారని వాలంటీర్ల సేవలు రాష్ట్రంలో తప్పా దేశంలో ఎక్కడా లేవని వాలంటీర్ల వ్యవస్థను ఇతర రా ష్ట్రాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయన్నారు. వాలంటీర్లు ప్రతి నెలా 1వతేదీ తమ పరిధిలోని ఫించన్ పంపిణీ, ఇతర సంక్షేమ పథకాలు లబ్దిదారుల ఇళ్ల వద్దకే అందిస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్య క్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## విగ్రహం ఏర్పాటుకు రూ.2 లక్షలు విరాళం


విరాళం అందచేస్తున్న దృశ్యం

**హిందూపురం టౌన్, మే 24 ప్రభాతవార్త :** పట్టణంలోని ధన్‌రోడ్డు శ్రీఆంజనేయస్వామి ఆలయం సమీపంలో ఏర్పాటు చేస్తున్న 27 అడుగుల ఏకశిల హనుమాన్ విగ్రహం ఏర్పాటుకు మేలాపురంకు చెందిన నరసింహారెడ్డి, కుమారులు 2 లక్షల 116 రూపాయలను విరాళంగా అందచేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు విరాళం అందచేసిన దాతకు కృతజ్ఞతలు తెలిపారు.

## కర్ణాటక అసెంబ్లీ స్పీకర్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు


స్పీకర్‌తో బాలాజీమనోహర్

**హిందూపురం, మే 24 ప్రభాతవార్త :** కర్ణాటక రాష్ట్రం అసెంబ్లీ స్పీకర్ అబ్దుల్‌ఖాదర్‌ను బుధవారం బెంగుళూరులోని ఆయన నివాసంలో హిందూపురం కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలాజీమనోహార్, తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. అసెంబ్లీ స్పీకర్‌గా ఎన్నిక కావడం పట్ల అబ్దుల్‌ఖాదర్‌కు కాంగ్రెస్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

## ఫిల్టర్ బెడ్లు చెడిపోయి సంవత్సరాలుగా గడుస్తున్నా పట్టించుకోరా

**-9 గ్రామల ప్రజలకు నేరుగా హంద్రీనీవా కెనాల్ నీటిని సరఫరా చేస్తున్న వైనం-ఎంఆర్‌పిఎస్ జిల్లా కార్యదర్శి కెంగూరి ఎర్రిస్వామి**


తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం


చెరువులోని పాచిపట్టిన నీటిని సరఫరా చేస్తున్న దృశ్యం

**విడపనకల్లు, మే 24 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని శ్రీ సత్యసాయి మంచినీటి చెరువు నుండి సురక్షిత మంచినీటిని సరఫరా చేయాలని ఎంఆర్‌పి ఎస్ అనంతపురం జిల్లా కార్యదర్శి కెంగూరి ఎర్రిస్వామి డిమాండ్ చేశారు. బుధవారం ఎంఆర్‌పి ఎస్ నాయకులు మండల కేంద్రంలోని శ్రీసత్యసాయి మంచినీటి చెరువును పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ చెరువు ద్వారా ఆర్.కొట్టాల, వి.కొత్తకోట, విడపనకల్లు, మాళాపురం, వేల్పుమడుగు, జనార్ధనపల్లి, జి.పెద్దకొట్టాలపల్లి, చాబాల, ధర్మపురి గ్రామాలకు నేరుగా హంద్రీనీవా నీటిని బ్లీచింగ్ పౌడర్ చల్లి సరఫరా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫిల్టర్ బెడ్లు చెడిపోయి సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటికి అధికారులు ఎవరూ పట్టించుకోవడంలేదన్నారు. కాలువల నుండి నేరుగా కుళాయిలకు సరఫరా అయ్యే నీరు తాగడం వల్ల ప్రజలు రోగాల బారినపడే అవకాశం వుందన్నారు. కలుషిత నీరు సరఫరా చేయడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ ్బందులు పడుతున్నారని తహశీల్దార్ బ్రహ్మయ్యకు వినతిపత్రం అందచేశారు. ప్రజలకు సురక్షితమైన తాగునీటిని సరఫరా చేయాలని లేనిపక్షంలో ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో దశల వారిగా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్‌ఫర్ సిటిజన్ రైట్స్ జిల్లా కార్యదర్శి సాల మ్రన్‌రాజ్, అల్లెప్ప, ఎస్‌సి, ఎస్‌టి ప్రజాసమాఖ్య నియోజకవర్గం అధ్యక్షులు సింగడి వీరప్ప, తిప్పయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గృహాలు మంజూరు, బిల్లులు చేయడంలో అక్రమాలకు పాల్పడుతున్నాడంటూ ఫిర్యాదు


వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

**విడపనకల్లు, మే 24 ప్రభాతవార్త :** మండలంలో గృహ నిర్మాణశాఖ సహాయ ఇంజనీర్ అనిల్‌కుమార్ అనేక అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నాడని బుధవారం ఎంఆర్‌పిఎస్ నాయకులు గృహ నిర్మాణశాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్‌ను కలిసి ఫిర్యాదు చేసి వినతిపత్రం అందచేశారు. గృహాలు మంజూరు చేయడంలో బిల్లులు మంజూరు చేయడంలో చాలా అక్రమాలకు పాల్పడుతూ లబ్దిదారులకు అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఇళ్ల లబ్ది దారులకు సంబంధించి ఇసుక కూపన్లు 600కు పైగా గృహ నిర్మాణశాఖ సిబ్బందితోనే ఒక కూపన్‌ను 6 వేల నుండి 7 వేల రూపాయలకు అమ్ముకుని అవినీతికి పాల్పడ్డారని లబ్దిదారులకు బిల్లు చేయాలంటే 10 వేల రూపాయలు ముట్టచెప్పాల్సిందే లేని యెడల బిల్లులు మంజూరు చేయకుండా కార్యాలయం చుట్టూ తిప్పుతాడని గతంలో నిర్మించుకున్న ఇళ్లకు కూడా బిల్లు చేస్తున్నారని పాల్తూరు, హావళిగి, చీకలగురికి, జి.మల్లపురం, విడపనకల్లు, డోనేకల్లు తదితర గ్రామాల్లో గత పది సంవత్సరాల క్రితం కట్టిన ఇళ్లకు సైతం బిల్లు మంజూరు చేస్తూ లక్షలాది రూపాయల అవినీతికి పాల్పడుతున్నారన్నారు. ఆర్డీటి ఇళ్లకు సైతం బిల్లులు చేస్తూ వారి వద్ద నుండి వేలాది రూపాయలు లంచం తీసుకుంటున్నాడని ఈ విషయంపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ జిల్లా కార్యదర్శి కెంగూరి ఎర్రిస్వామి, అల్లెప్ప, ఎస్‌సి, ఎస్‌టి ప్రజాసమాఖ్య నియోజకవర్గం అధ్యక్షులు సింగడి వీరప్ప, తిప్పయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఇక నుండి ధర్నా చౌక్‌వద్ద మాత్రమే నిరసనలు, ర్యాలీలు, ధర్నాలకు అనుమతి

**- డిఎస్‌పి వాసుదేవన్**


సమావేశంలో మాట్లాడుతున్న డిఎస్‌పి వాసుదేవన్


**పుట్టపర్తిటౌన్, మే 24, ప్రభాతవార్త :** ఇకపై జిల్లా కలెక్టరేట్ వద్ద, పట్టణంలో ఎటువంటి ర్యాలీలు, ఆందోళనలు, సభలు పెట్టరాదని, ఏదైనా నిరసన తెలియజేయాల్సి ఉంటే ఆర్‌డిఓ కార్యాలయం ముందు మాత్రమే అనుమతించడం జరుగుతుందని డిఎస్‌పి వాసుదేవన్ తెలియజేశారు. ఈ మేరకు బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్‌పి మాట్లాడుతూ, కలెక్టరేట్ వద్ద, పట్టణంలోని హనుమాన్ సర్కిల్,బస్టాండ్ తదితర ప్రాంతాలలో రాజకీయ పార్టీలు కానీ, కులసంఘాలు, ఉద్యోగసంఘాలు, ప్రజా సంఘాలు ఎటువంటి నిరసన వ్యక్తం చేయరాదన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని, నిబంధనలు ఎవరైనా అతిక్రమిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఆర్‌డిఓ కార్యాలయం ఎదుట నిరసన తెలిపిన అనంతరం కేవలం ఇద్దరు మాత్రమే కలెక్టర్‌కు ఇతర అధికారులకు సంబంధించిన వినతిపత్రంను పోలీసుల ఆధ్వర్యంలో ఇవ్వాల్సి ఉంటుందన్నారు. పుట్టపర్తి ప్రశస్తం, పట్టణంలో ఆందోళనలు, నిరసన వల్ల భక్తులు, విద్యార్థులు,ప్రజలకు కలుగుతున్న ఇబ్బందుల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని డిఎస్‌పి స్పష్టం చేశారు.

## చోరీ కేసులో ముద్దాయి అరెస్ట్... రూ.31,455ల నగదు స్వాధీనం...


ముద్దాయి అరెస్ట్ చూపుతున్న సిఐ కె.రామసుబ్బయ్యతో పాటు స్పెషల్ పార్టీ పోలీస్ సిబ్బంది.

**గుంతకల్లు, మే 24 ప్రభాతవార్త :** పట్టణ ప్రజానీకం చోరీల నివారణ దిశగా చోరుల పట్ల అప్రమత్తత అవశ్యమన్నారు. తమ ఇంట నుండి విలువైన స్వర్ణ, రజిత ఆభరణాలుతో పాటు నగదు భ ద్రతతో పాటు ప్రతి ఇంటా ప్రత్యేకంగా సిసి కెమెరాలను అమర్చడం శ్రేయస్కరమని వన్‌టౌన్ సిఐ కె.రామసుబ్బయ్య హితవుగా సూచించారు. బుధవారం స్థానిక పోలీస్‌స్టేషన్ ప్రాంగణంలో ఆయన విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన తెలిపిన వివరాల మేరకు... స్థానిక ఎస్‌డిపిఓ యు.నరసింగప్ప ఆధ్వర్యంలో తాను ప్రత్యేక సిబ్బంది ఏర్పాటుతో పట్టణంలో జరుగుతున్న చోరీలపై ప్రత్యేక నిఘా చర్యలు చేపట్టామన్నారు. పట్టణంలో నివాసాలలోనే కాకుండా ప్రతి దుకాణంలో కూడా సిసి కెమెరాలు దోహదకారిగా ఉంటుందన్న సత్యాన్ని గుర్తించాలన్నారు. ఈక్రమంలోనే గుంతకల్లు పట్టణంలోని ప్రధాన రోడ్డు మార్గంలోని ఆంధ్రా బ్యాంకు స్ట్రీట్‌లో గల ఓ మెడికల్ షాప్‌లో గత ఏప్రిల్ మాసం 29వ తేదీన జరిగిన చోరీ కేసులో ముద్దాయి అరెస్ట్‌తో అతని వద్ద నుండి రూ.31,455ల నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. సదరు ముద్దాయి గుంతకల్లు పట్టణం శ్యాంసన్‌పురంలో నివాసముంటున్న అశోక్ అనే వ్యక్తి పట్టణంలో పలు చోరీలకు పాల్పడుతున్నట్లు పక్కా సమాచారంతో గుర్తించామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు స్పెషల్ పార్టీ పోలీస్ బృందం పాల్గొన్నారు.

## శాస్త్రోక్తంగా శ్రీ నెట్టికంటుని సన్నిధిలో తిరుమంజన స్నపనం పూజలు


శ్రీ సీతారామలక్ష్మణ సహిత ఆంజనేయస్వామి వార్లకు ప్రత్యేక పూజల నిర్వహణ దృశ్యం.

**గుంతకల్లు, మే 24 ప్రభాతవార్త :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి దేవస్థానంలో శ్రీస్వామివారి ఆరాధ్యదైవమైన శ్రీరామచంద్రమూర్తి వారి తిరు(జన్మ)నక్షత్రమైన పునర్వసు నక్షత్ర మాస మహోత్సవంను పురస్కరించుకుని శ్రీ సీతారామలక్ష్మణ సహిత ఆంజనేయస్వామి వార్ల ఉత్సవమూర్తులకు తిరుమంజన స్నపనము (మహాభిషేకం) సేవలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. బుధవారం దేవస్థానం అధికారుల పర్యవేక్షణలో ఆలయ వేదపండితులు, అర్చకబృందంల సంయుక్తంగా ఆలయపరిధిలోని యాగశాలలో శ్రీస్వాముల వారి ఉత్సవమూర్తులకు తిరుమంజన స్నపనము (పంచామృత, విశేషపూజాద్రవ్యములతో మహాభిషేకం)ను నిర్వహించి ప్రత్యేక అలంకరణలతో పుష్పమాల, తులసీమాలలతో అలంకరించి విశేషపూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు తీర్థప్రసాదములను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి " సమగ్ర భూ సర్వే " పనులకు శ్రీకారం....

**- ప్రతి ఒక్కరూ సహకరించాలి... లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలి... - తహశీల్దార్ బి.రాము**

**గుంతకల్లు, మే 24 ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైకాపా ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన " సమగ్ర భూ సర్వే " కార్యక్రమంను విజయవంతం చేయాలని తహశీల్దార్ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక రెవెన్యూ తహశీల్దార్ కార్యాలయంలో ఆయన తెలిపిన వివరాల మేరకు... గ్రామీణ ప్రాంతాల రైతుల పట్ల శుభపరిణామంగా ముఖ్యమంత్రి పిలుపుతో సదరు కార్యక్రమం జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి ఉత్తర్వులతో స్థానిక ఆర్‌డిఓ జె.రవీంద్ర పర్యవేక్షణలో నేటి నుండి గుంతకల్లు మండలంలో భూ సర్వే పనులకు శ్రీకారం చుట్టామన్నారు. గురువారం తమ సిబ్బందితో గుంతకల్లు మండలం గ్రామీణ ప్రాంతాల పర్యటనలో ప్రథమంగా దంచర్ల, నక్కనదొడ్డి గ్రామాలలో " సమగ్ర భూ సర్వే " పనులను ప్రారంభిస్తున్నామన్నారు. నూతన సాంకేతిక పరిజ్ఞానంతో లబ్దిదారులకు 0.00శాతం మేర వ్యత్యాసం లేమిగా క్షుణ్ణంగా పరిశీలనతో " సమగ్ర భూ సర్వే " పనుల నిర్వహణ ఉంటుందన్నారు. మొదటి ప్రాధాన్యతగా ఆయా గ్రామాలలోని ప్రభుత్వ భూములను గుర్తించడం జరుగుతుందని, తదుపరి పట్టాదారుల భూములు గుర్తింపు సర్వే పనుల నిర్వహణతో ఉచితంగా రైతులకు ఆయా భూములలో హద్దులను చూపించి రాళ్లు నాటడంతో పాటు భూ హక్కు పత్రాలను అందచేస్తామన్నారు. తమ నేటి సర్వేలో దంచెర్ల గ్రామ పంచాయితీ పరిధిలో 4,746.89 ఎకరాలు, నక్కనదొడ్డి గ్రామ పంచాయితీ పరిధిలో 4,394.39 ఎకరాలపై సర్వే చర్యలు చేపట్టనున్నామన్నారు. సదరు భూ సర్వే కార్యక్రమంను తమవంతు భాధ్యతగా ఆయా గ్రామాలలో ఆయా గ్రామ సర్పంచులతో పాటు ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు ప్రతి ఒక్కరూ సంపూర్ణ సహాయ సహకారాలతో విజయవంతం చేయాలని కోరుతున్నామన్నారు.

## శ్రీ కనకదుర్గమ్మ దేవస్థానం హుండీ లెక్కింపు....

**- రూ.34 లక్షలకు పైగా నగదు సేకరణ - లెక్కింపు వేళ 267 గ్రాముల వెండి, 6.660 గ్రాముల బంగారు ఆభరణాలు చేరిక**

**బళ్లారి, మే24, ప్రభాతవార్త ;** నగర ప్రజల ఆరాధ్య దైవం శ్రీ కనకదుర్గమ్మ దేవస్థానం హుండీ లెక్కింపు కార్యం బుధవారంనాడు దేవస్థాన ప్రాంగణంలో జరిగింది. హుండీ లెక్కింపు సమయంలో 267.17 గ్రాముల వెండి ఆభరణాలు, 6.660 గ్రాముల బంగారు ఆభరణాలతో పాటు రూ.34,07,365 నగదు సేకరణ జరిగినట్లు బళ్లారి జిల్లా దేవదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ ఎం.హెచ్.ప్రకాష్‌రావు తెలిపారు. ఫిబ్రవరి 23వ తేదీ నుంచి ఈనెల 24వ తేదీ వరకు హుండీలో లభించిన నగదు, సొమ్ము వివరాలుగా పేర్కొన్నారు. దేవస్థానం అభివృద్ధికి తమశాఖ ఆధ్వర్యంలో పలు యోజనలు జారీలోకి తీసుకొచ్చినట్లు, మరిన్ని అభివృద్ధి పనులకు సంబంధించి త్వరలోనే ప్రణాళిక రూపొందించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంలో సూపరింటెండెంట్ సి.ఆంజనేయులు, దేవస్థానం ఈఓ హనుమంతప్ప, ప్రధాన ధర్మకర్త పి.ఎం.రాజశేఖర్, పార్వతీనగర్ కేజీబీ బ్యాంకు మేనేజర్ రామలింగప్ప, గాంధీనగర్ పోలీస్‌స్టేషన్ పోలీసు అధికారి అరుణ్‌కుమార్ నేతృత్వంలో దేవస్థానం హుండీ లెక్కింపు జరిగింది.

## ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



పున:ప్రారంభోత్సవ కార్యక్రమంలోపాల్గొన్న ఎమ్మెల్యే

**కదిరి, మే 24 ప్రభాతవార్త**

రూరల్ మండల పరిధిలోని వై.కొత్తపల్లి సమీపంలో శ్రీ గణపతి చౌడేశ్వరి దేవి పోతుల రాజు దేవస్థానం పున:ప్రారంభోత్సవంలో బుధవారం ఎమ్మెల్యే డా.పివి సిద్దారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని ప్రార్థించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌బికేల్లో అందుబాటులో ఎరువులు



రైతు భరోసా కేంద్రంలోకి ఎరువులను దింపుతున్న సిబ్బంది

**నంబులపూలకుంట, మే 24, ప్రభాతవార్త:**

మండలంలోని అన్ని రైతు భరోసా కేంద్రాలలో 2023 సంవత్సరానికి గాను రైతులకు కావల్సిన ఎరువులు అందుబాటులో ఉంచుతున్నట్లు బుధవారం మండల వ్యవసాయ అధికారి వి. లోకేష్‌రెడ్డి విలేకరులతో తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా వ్యసాయ అధికారి విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం ముందు జాగ్రత్త కోసం ఖరీఫ్ సీజన్‌లో సాగు చేస్తున్న రైతులకి వేసిన పంటలకి ఎటువంటి ఇబ్బంది గురికాకుండా ఉండేందుకు ముందస్తు ప్రణాళికను తయారుచేసిన ప్రతి రైతు భరోసా కేంద్రంలో సాగు చేసే ప్రతి పంట విస్తీర్ణం బట్టి ఆయా పంటలకు కావల్సిన ఎరువులు పరిమాణం 12 మెట్రిక్ టన్నులు తగ్గకుండా ఆర్‌బికే సిబ్బందిని పర్యవేక్షణకు పెట్టడం జరిగింది. ప్రభుత్వం అందించే నాణ్యమైన కల్తీలేని ఎరువులు ప్రభుత్వం కేటాయించిన ధరలకు రుసుము చెల్లించి ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## ఉపాధి కూలీలతో వజ్ర



సమస్యలు తెలుసుకుంటున్న వజ్రభాస్కర్‌రెడ్డి

**నంబులపూలకుంట, మే 24, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని పెదబల్లి, బురుజుపల్లి, నాగంవారిపల్లి, శీలంవారిపల్లి, గొల్లపల్లి గ్రామాలలో పనిచేస్తున్న ఉపాధీ కూలీలను శ్రీసత్యసాయి జిల్లా బీజేపి అధ్యక్షులు వజ్రభాస్కర్‌రెడ్డి కలిసి వారి సమస్యలు తెలుసుకొని ఉపాధి కూలీలందరికి అరటిపండ్లు, మజ్జిగ ప్యాకెట్స్ పంపిణీ చేయడం జరిగింది. వజ్రతో స్థానిక మండల బీజేపినాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## అసాంఘీక కార్యక్రమాలకు అడ్డుకట్ట వేయాలి

**కదిరి, మే 24 ప్రభాతవార్త**




వినతిపత్రం అందజేస్తున్న సిపిఐ నాయకులు

పట్టణంలోని రైల్వే స్టేషన్ సమీపంలో అసాంఘీక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, వాటికి అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని సిపిఐ పార్టీ నాయకులు తెలిపారు. బుధవారం కదిరి రైల్వే స్టేషన్ ఇంజినీర్ పిడబ్ల్యూ అల్లాబకాష్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ.. రైల్వే స్టేషన్ రెండు వైపులా ఖాళీ స్థలాల్లో కంప చెట్లు విపరీతంగా పెరగడం వల్ల కొందరు అసాంఘీక కార్యక్రమాలు నిర్వహిస్తున్న వారిని కట్టడి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కదిరప్ప, ఇలియాఖత్, జహీర్, తిప్పన్న, శ్రీనివాసులు, ఉపేంద్ర పాల్గొన్నారు.

## సోము వీర్రాజును కలిసిన మండల బిజెపి నాయకులు

**పుట్లూరు, మే 24 ప్రభాతవార్త**



సోము వీర్రాజును కలిసిన దృశ్యం

పుట్లూరు మండల బిజెపి నాయకులు బుధవారం అనంతపురం జిల్లా కేంద్రంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు, జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులును మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు పుట్లూరు మండలంలోని పలు సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. మండలంలో నిరుపయోగంగా వున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల, శిథిలావస్థలో వున్న వంతెన నిర్మాణాలు, ప్రధానమంత్రి ఉచిత బియ్యం, రైతుల సమస్యలు, మండలంలో పశువుల ఆసుపత్రి లేదని, ఫించన్ల సమస్యలు, రేషన్‌కార్డుల సమస్యలు తదితర సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్య క్రమంలో బిజెపి పుట్లూరు మండల అధ్యక్షులు కుంద శ్రీనివాసులురెడ్డి, ఓబిసి మోర్చా రామాంజియాదవ్, మండల ఇన్‌చార్జ్ వెంకటయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శిశువుల వ్యాధులపై, పౌష్టికాహారంపై జాగృతి శిబిరం

**బళ్లారి, మే24, ప్రభాతవార్త**

పసికందులకు ఆయా సీజన్‌లలో సుమారు 12 అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ఈ వ్యాధులు ప్రబలకుండా చిన్నారులకు ఈ వ్యాధులు సోకకుండా ముందు జాగ్రత్త చర్యగా తగు సమయానికి టీకాలు వేసుకోవడం అత్యావశ్యకమని క్షేత్ర ఆరోగ్యశిక్షణాధికారి తెలిపారు. అపౌష్టికి పిల్లల తల్లులకు సార్వత్రిక టీకాల కార్యక్రమం నిర్వహించి, టీకాల వేళల జాబితా గురించి జాగృతి కల్పించారు. ఈ సందర్భంలో మాట్లాడిన అధికారి శివప్ప సార్వత్రిక టీకాల పట్టిక ప్రకారం పిల్లలకు టీకాలు వేయడం వల్ల రోగ నిరోధక శక్తి పెంచడంతో పాటు అంటువ్యాధులు సోకకుండా నియంత్రించడంలో టీకాలు రక్షణ కల్పిస్తాయని పేర్కొన్నారు. ప్రస్తుతం నిర్వహించిన కేంద్రంలో హాజరైన పిల్లలకు టీకాలు వేయడంతో పాటు తిరిగి వారికి ఎప్పుడెప్పుడు టీకాలు వేయించేది సమయం, తేదీలను పిల్లల తల్లులకు ఈ సందర్భంలో చెప్పడం జరిగింది. ప్రభుత్వం నిర్ణయించిన తేదీల్లో పిల్లలకు తప్పనిసరిగా టీకాలు వేయించాలని అధికారి శివప్ప వివరించారు. జిల్లా ఆరోగ్యశాఖ పిల్లల కోసం ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తుందని, 9 డ్రాప్‌అవుట్ టీకాలు పొందని పిల్లలను కనుగొని వారికి కూడా ఈ శిబిరంలో టీకాలు వేసినట్లు చెప్పారు. తమతమ గ్రామాల్లోనే తప్పకుండా టీకాలు వేయించాలన్నారు.

## కిమ్స్ సవేరాలో గుండె శస్త్ర చికిత్సల్లో సరికొత్త విప్లవం

- రెండు నెలల వ్యవధిలో 25 సీహూల్ గుండె శస్త్రచికిత్సలు
- కిమ్స్ సవేరా వైద్యులు సందీప్‌రెడ్డి



ఆపరేషన్ చేయించుకున్న రోగులతో కిమ్స్ సవేరా వైద్యులు సందీప్‌రెడ్డి

**అనంతపురం సిటీ, మే 24 ప్రభాతవార్త**

మహానగరాలకు ధీటుగా కిమ్స్ సవేరాలో గుండె శస్త్ర చికిత్సల్లో సరికొత్త విప్లవం తీసుకొస్తూ సీహోల్ ఆపరేషన్ ద్వారా రెండు నెలల వ్యవధిలోనే 25 శస్త్రచికిత్సలు నిర్వహించినట్లు కిమ్స్ సవేరా సీనియర్ కన్సల్టెంట్, కార్డియో ఫెరాసిస్ వైద్యులు సందీప్‌రెడ్డి పేర్కొన్నారు. నగరంలోని కిమ్స్ సవేరా ఆసుపత్రిలో బుధవారం సీహోల్ చికిత్సలపై ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో గుండె సంబంధిత శస్త్రచికిత్సల కోసం చాతి ఎముకలు కత్తిరించి గుండె వరకు వెళ్లి ఆపరేషన్ చేసే పరిస్థితి ఉండేదన్నారు. దీని వల్ల కొన్ని సమస్యలు తలెత్తే పరిస్థితి ఏర్పడేదన్నారు. ఈ సమస్య పరిష్కారానికై అత్యాధునిక పరిజ్ఞానం, నైపుణ్యంతో కూడిన మినిమల్లీ, ఇనర్జిటివ్ (సీహోల్) పద్ధతిలో గుండె శస్త్ర చకిత్సలను ప్రారంభించడం జరిగిందన్నారు. గతంలో ఈ చికిత్సల కోసం హైదరాబాద్, బెంగుళూరు వంటినగరాలకు వెళ్లాల్సి ఉండేదని, రాయలసీమలో తొలిసారిగా కిమ్స్ సవేరా ఆసుపత్రిలో సీ హోల్ పద్ధతిలో 2 నెలల కాలంలోనే 25 శస్త్రచికిత్సలు నిర్వహించడం జరిగిందన్నారు. సీ హోల్ శస్త్ర చికిత్స వల్ల రోగి తక్కువ సమయంలోనే కోలుకుంటారని, రక్త స్రావం ఎక్కువగా వ్యాపించదని, ఇన్‌ఫెక్షన్ తీవ్రత తక్కువగా ఉంటుందని నొప్పి కూడా తక్కువగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా కిమ్స్ సవేరాలో సీహోల్ గుండె శస్త్రచికిత్స నిర్వహించడం జరుగుతోందని జిల్లా వాసులకు ఇదొక వరమని అన్నారు. విలేకర్ల సమావేశంలో ఆసుపత్రిసీఈఓ శ్రీనాథ్, వైద్యులు చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సహకారంతో




## గ్రామ ప్రజల దాహార్తి తీర్చిన సర్పంచు

ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరాచేస్తున్న దృశ్యం

**రాప్తాడు, మే 24 ప్రభాతవార్త**

అకాల వర్షాలు ప్రకృతి వైపరీత్యాల వలన కరెంటు స్తంభాలు పడిపోవడంతో కరెంటు లేక మండల పరిధిలోనే మరూరు గ్రామ ప్రజలు మంచి నీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గ్రామ సర్పంచు ప్రభావతి ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డికి తెలియజేయగా వెంటనే స్పందించి ఎమ్మెల్యే నీటి ట్యాంకర్లు పంపగా మంచినీటి ట్యాంకర్లతో పక్క మండలం నుంచి మంచి నీటిని తీసుకు వచ్చి గ్రామ ప్రజల దాహార్తిని తీర్చారు. ఈ సందర్భంగా సర్పంచు ప్రభావతి, జడ్పిటిసి హైమావతి దాహార్తిని తీర్చిన ఎమ్మెల్యేకు ప్రజల నుంచి అభినందనలు తెలియజేశారు.

## అనంతలో ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంకు మహాసభ

-బ్రాంచి మేనేజర్ రమేష్..

**అనంతపురం, మే 24 ప్రభాతవార్త బ్యూరో**

ఈ నెల 26న అనంతపురం జిల్లా కేంద్రంలో ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంకు మహా సభ జరుగనున్నట్లు స్థానిక బ్రాంచ్ మేనేజర్ రమేష్ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం మీడియాకు ఓ ప్రకటన విడుదల చేశారు. ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంకు మహాసభకు చైర్మన్ రాఘవేంద్రరావు, ముఖ్య కార్యనిర్వహణ అధికారి నరసింహామూర్తి, ఇతర అధికారులు, కమిటీ సభ్యులు హాజరుకానున్నారన్నారు. అనంతపురం బ్రాంచి సభ్యులందరూ తమ గుర్తింపు కార్డులు తప్పనిసరిగా తీసుకురావాలని సూచించారు. జిల్లా కేంద్రంలోని ఆర్టిసి బస్టాండ్ సమీపంలో ఆర్సినగర్ చంద్ర ఆస్పిటల్ వెనుక ఉన్న సాయి తనుశ్రీ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం సాయంత్రం 5 గంటలకు మహాసభ జరుగుతుందన్నారు. 2022-23వ ఆర్థిక సంవత్సరపు వ్యాపార కార్యకలాపాలు అనంత మహాసభలో సమీక్షిస్తారన్నారు. భవిష్యత్తులో అనంతపురం బ్రాంచి అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై చర్చిస్తారన్నారు. బ్రాంచిలో నమోదైన సభ్యులందరూ విధిగా హాజరు కావాలని పిలుపునిచ్చారు.

## బాల్య వివాహాలు అరికట్టాలి..!

- బాల్య వివాహాలు-నిరోధక చట్టాలపై 25న సమీక్ష సమావేశం
- ఎంపిడిఓ సాల్మన్‌రాజ్

**రాప్తాడు, మే 24 ప్రభాతవార్త**

బాల్య వివాహాలను అందరూ కలిసికట్టుగా అరికట్టాలని బుధవారం ఎంపిడిఓ సాల్మన్‌రాజ్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపిటిఓ మాట్లాడుతూ.. మైనర్ బాలికలకు వివాహాలు బాల్య వివాహాలు చేయుట వలన జరుగు దుష్పరిణామాలు వాటి వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని మధ్యలోనే చదువు ఆపేయుటం సంఘములో చిన్న చూపుకు గురి ఆగుట మంచి భవిష్యత్తును ఏర్పరచుకొను విషయంలో అవగాహన లేకపోవడం మైనర్ బాలికకు వివాహం చేయడం చట్ట విరుద్ధము మొదలైన విషయములపై ప్రజలకు అవగాహన కల్పించుటకు 25న స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహిస్తామని ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షులు ఎంపిటిసిలు, జడ్పిటసిలు సర్పంచులు మండల స్థాయి వివిధ శాఖ అధికారులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## ప్రైవేట్ పాఠశాలలో 348 మందికి ఉచిత ప్రవేశాలు

- విద్యా హక్కు చట్టం ప్రకారం సీట్లు కేటాయించినట్లు విద్యాశాఖ వెల్లడి

**అనంతపురం న్యూటౌన్, మే 24 ప్రభాతవార్త**

అనంతపురం ఉచిత నిర్బంధ విద్యాహక్కు చట్టం 2009 సెక్షన్ 12(1) సి కింద 2023-24 విద్య సంవత్సరానకిగాను రెండవ ఫేజ్‌లో జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలలో 348 మంది విద్యార్థులకు ఒకటో తరగతిలో ఉచిత ప్రవేశాలు కల్పించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.సాయిరామ్ తెలిపారు. ఎంపికైన విద్యార్థులు జాబితా కమీషనర్, పాఠశాల విద్యావారు విడుదల చేశారు. విద్యార్థులకు కేటాయించిన పాఠశాల వివరాలు మండల విద్యాశాఖ అధికారులు ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలకు పంపినట్లు పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థులు ఈ నెల 24 నుంచి 28వ తేదిలోపు ఆయా పాఠశాలల్లో ప్రవేశాలు పొందాలని సూచించారు. తదుపరి జిల్లాలో తనిఖీ అధికారులకు మరొక మారు తెలియజేయడమేమనగా సదరు విషయముపై తల్లిదండ్రులకు తెలియజేస్తూ సదరు విద్యార్థులను ప్రైవేట్ పాఠశాలలో ప్రవేశము కొరకు చర్యలు తీసుకోవాలని, జిల్లాలో ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాల వారికి తెలియజేయడమేమనగా ఉచిత నిర్బంధ విద్య హక్కు చట్టం 2019 సెక్షన్ 12(1) సి మేరకు సదరు విద్యార్థులను తమ పాఠశాలలో ఉచిత ప్రవేశం కల్పిస్తూ వారికి ఎటువంటి అంక్షలు విధజంచరాదు. అలాంటి ఆంక్షలు విధించిన ఎడల ఉచిత నిర్బంధ విద్య హక్కు చట్టం 2009 ప్రకారం క్రమశిక్షణ చర్యలు గైకొనబడును అని జిల్లా విద్యాశాఖ అధికారి అనంతపురం వారు తెలియజేయుచున్నారు.

## ఏపి ఆదర్శ పాఠశాలల్లో ఆరో తరగతి ప్రవేశాలు

**అనంతపురం న్యూటౌన్, మే 24 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ ఆదర్శ (మోడల్) పాఠశాలల్లో 2023-24 విద్యా సంవత్సరానికిగాను 6వ తరగతిలో ప్రవేశాలకు ఆన్‌లైన్ దరఖాస్తులు ఈ నెల 25తో ముగియనున్నట్లు ఏపి మోడల్ స్కూల్ జాయింట్ డైరెక్టర్ ఎం.వి.కృష్ణారెడ్డి బుధవారం ఒకప్రకటనలో తెలిపారు. అభ్యర్థులకు జూన్ 11న ప్రవేశ పరీక్ష ఉంటుందని, ఇంకా దరఖాస్తు చేసుకొనేవారు వెంటనే ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. రుసుము, తదితర వివరాలకు వెబ్‌సైట్ లేదా ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్‌నుగాని లేక సంబంధిత జిల్లా విద్యాశాఖాధికారిని/ మండల విద్యాశాఖాధికారిని సంప్రదించాలని తెలిపారు.

## పేద కుటుంబానికి సాయం

**అనంతపురం ఓల్డ్‌టౌన్, మే 24 ప్రభాతవార్త**



సరుకులు అందచేస్తున్న దృశ్యం

నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్ వారి పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో ట్రస్ట్‌చైర్‌పర్సన్ డాక్టర్ ఎస్.నిర్మల మురళి రెండు నెలలకు సరిపడు సరుకులను పేద కుటుంబానికి అందించారు. రుద్రంపేట ప్రాంతానికి చెందిన వాలంటీర్ షేక్‌హసీనా, షేక్‌ఫయాజ్ (డ్రైవర్) దంపతులకు 7 సంవత్సరాల పాప, రెండు సంవత్సరాల జునైద్ బాబు వున్నారు. ఈ బాబుకు తీవ్ర జ్వరంతో ఇబ్బందులు పడుతున్నారు. పలు ఆసుపత్రుల్లో చూపించి ఆర్థికంగా సతమతమయ్యారు. వీరి ఆర్థిక పరిస్థితి తెలుసుకున్న నిర్మలమురళి వారికి సహాయం చేయాలని భావించారు. బుధవారం వారి ఇంటికి వెళ్లి రెండు నెలలకు సరిపడు 27 రకాల నిత్యావసరసరుకులతో పాటు 5 వేల రూపాయలను అందచేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ వెటర్నరీ డాక్టర్‌గా డా.మౌనిక

**శింగనమల, మే 24 ప్రభాతవార్త**



సర్టిఫికెట్‌ను అందిస్తున్న డాక్టర్ అమరేంద్ర

మండల పరిధిలో డాక్టర్ వైఎస్ఆర్ సంచార పశు ఆరోగ్య సేవా వాహన డాక్టర్‌గా పని చేయుచున్న వెటర్నరీ డాక్టర్ మౌనిక ఉత్తమ వెటర్నరీ డాక్టర్‌గా ఎంపికయ్యారు. అందులో భాగంగా బుధవారం పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ డా.అమరేంద్రకుమార్ చేతులు మీదుగా రాష్ట్రస్థాయిలో అప్రిషి యేషన్ సర్టిఫికెట్‌ను అందుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ అమరేంద్ర కుమార్ మాట్లాడుతూ.. పశువులకు ఆపరేషన్ నిర్వహించడంలో ఉత్తమ ప్రతిభ కనబర్చి నందుకుగాను ఈ సర్టిఫికెట్ ప్రధానం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా.సుబ్రహ్మణ్యం, అనంతపురం డివిజనల్ ఉపసంచాలకులు డా.వై.రమేష్‌రెడ్డి, శింగనమల సహాయ సంచాలకులు డా.జి. పద్మనాభం, వెటర్నరీ డాక్టర్‌లు ఆమెను అభినందించారు. భవిష్యత్తులో ఇలాంటి సేవలు కొనసాగించాలని ఆమెను కోరారు.

## జగనన్న విద్యాకానుక కిట్లను పరిశీలించిన

**శింగనమల, మే 24 ప్రభాతవార్త**



పుస్తకాలను పరిశీలిస్తున్న జేడి చంద్రనాయక్

మండల కేంద్రం లోని ఎమ్మార్సి కార్యాలయంలో నిల్వ ఉంచిన జగనన్న విద్యా కానుక కిట్లను జగనన్న విద్యా కానుక ప్రత్యేక అధికారి, జిల్లా వ్యవసాయ అధికారి చంద్ర నాయక్ బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. విద్యార్థులకు నాణ్యమైన వస్తువులు అందేలా చర్యలు తీసుకోవాలని అలాగే, మండల వ్యాప్తంగా పాఠశాలకు వెళ్తున్న ప్రతి విద్యార్థికి జగనన్న విద్యాకానుక అందేలా చూడాలని ఆయన విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఎంఈఓ నరసింహరాజు, ఎమ్మార్సి సిబ్బంది పాల్గొన్నారు.

## సిఐకి వినతిపత్రం అందచేసిన ఎఎస్‌ఎఫ్ నాయకులు



సిఐని కలిసిన ఎఎస్‌ఎఫ్ నాయకులు

**యాడికి, మే 24 ప్రభాతవార్త**

ఆల్‌ఎస్‌సిఎస్‌టి ఫెడరేషన్ (ఎఎస్‌ఎఫ్) వ్యవస్థాపకులు వైకుంఠ రవిచంద్ర ఆదేశాల మేరకు బుధవారం ఉదయం ఎఎస్‌ఎఫ్ నాయకులు నూతన సిఐగా బాధ్యతలు చేపట్టిన శంకర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు యాడికి మండలంలోని దళిత గిరిజనులను కొందరు పోలీసులు అవమానకరంగా ప్రవరిస్తున్న తీరును సిఐకి వినతిపత్రం రూపంలో అందచేశారు. ఇందుకు సిఐ సానుకూలంగా స్పందిస్తూ ఇలాంటి వారిపై తగిన చర్యలు తీసుకుంటామని హామి ఇచ్చినట్లు ఎఎస్‌ఎఫ్ సంఘం నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ కమిటీ అధ్యక్షులు సోరకాయల వెంకటస్వామి, అనంతపురం జిల్లా అధ్యక్షులు పెనుకొండ నాగభూషణం, యాడికి మండల కమిటీ సభ్యులు సుంకన్న, మల్లి, భాస్కర్, మధు, రాజేష్ పాల్గొన్నారు.

## నూతన సిఐని కలిసిన తేదేపా నాయకులు



సిఐ శంకర్‌రెడ్డిని సన్మానిస్తున్న తేదేపా మండల కన్వీనర్ రుద్రమనాయుడు, తదితరులు

**యాడికి, మే 24 ప్రభాతవార్త**

యాడికి మండల నూతన సిఐగా శంకర్‌రెడ్డి బుధవారం పదవీబాధ్యతలు స్వీకరించిన సందర్భంగా యాడికి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పూలమాలలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ శంకర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో సమస్యలు లేకుండా చూడవలసిన బాధ్యత అందరిపై వుంటుందని అందుకు శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా మీ వంతు సహాయ సహకారాలు అందించాలని తెలిపారు. గ్రామాల్లో సమస్యలు వుంటే తమకు ముందస్తు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో తేదేపా మండల కన్వీనర్ గొర్తి రు ద్రమనాయుడు, మాజీ ఎంపిపి వేలూరు రంగయ్య, దడియాల ఆది, వేములపాడు రామచంద్రారెడ్డి, నీలకంఠారెడ్డి, బాబు, బాలచంద్ర పాల్గొన్నారు.

## రైతులు వేరుశనగ విత్తనాలను సద్వినియోగం చేసుకోండి

**యాడికి, మే 24 ప్రభాతవార్త**



వేరుశనగ కాయలను పరిశీలిస్తున్న ఎఒ

వేరుశనగ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి మహబూబ్‌బాష పేర్కొన్నారు. బుధవారం మండలంలోని పుప్పాల, రాయలచెరువు గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రాలకు వేరుశనగ కాయలు సరఫరా చేశారు. ఇందులో నాణ్యతను పరిశీలించిన తరువాత కాయలు బాగుంటేనే దించడం జరిగిందన్నారు. అలాగే మండలంలోని అన్ని రైతు భరోసా కేంద్రాలకు విత్తన సరఫరా చేయనున్నట్లు ఆయన తెలిపారు. రైతులు ఏ రైతు భరోసా కేంద్రంలోనైనా వేరుశనగ విత్తనకాయలు బాగలేకపోతే వెనక్కు పంపవచ్చని ఎఒ పేర్కొన్నారు. ఇప్పటికే ఎరువులను కూడా రైతు భరోసా కేంద్రాల్లో నిల్వ చేయడం జరిగిందని ఖరీఫ్ ప్రారంభమయ్యే నాటికి అన్ని రైతు భరోసా కేంద్రాల్లో నాణ్యమైన ఎరువులు, పురుగుమందులు, విత్తనాలు అందుబాటులో వుంటాయన్నారు. మండలంలోని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలియచేశారు.

## ఆర్‌బికెని తనిఖీ చేసిన జెడి చంద్రనాయక్

**శింగనమల, మే 24 ప్రభాతవార్త**



రికార్డులను పరిశీలిస్తున్న జెడి చంద్రనాయక్

మండల కేంద్రంలోని రైతు భరోసా కేంద్రాన్ని జిల్లా వ్యవసాయ అధికారి, జెడి చంద్రానాయక్ బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విత్తన వేరుశనక్కాయల నాణ్యతను పరిశీలించి అనంతరం వ్యవసాయ కార్యాలయంలో రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి చిన్నమ్మ మాట్లాడుతూ.. ఇప్పటి వరకు మండల పరిధిలోని శింగనమల, సలకం చెరువు, సోదనపల్లి, కల్లుమడి, చక్రాయిపేట, రాచేపల్లి రైతు భరోసా కేంద్రాలకు 600 క్వింటాళ్లు విత్తన వేరుశనక్కాయలు వచ్చినట్లు ఆయన తెలిపారు. మిగతా కాయలు రెండు రోజుల్లో అన్ని రైతు భరోసా కేంద్రాలకు చేరుతాయన్నారు. ఇప్పటికే 20 క్వింటాళ్లు పచ్చి రొట్టె ఎరువుల విత్తనాలు వచ్చినట్లు ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా జెడి చంద్రనాయక్ మాట్లాడుతూ.. రైతులకు నాణ్యమైన విత్తన కాయలు పంపిణీ చేయాలని రైతులు కోరిన ఎరువులన్నీ ఆర్‌బికెల్లో అందుబాటులో ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ అక్కమ్మ పాల్గొన్నారు.

## జాబ్‌కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి



## ఉపాధిపని కల్పించాలి..ఎంపీడిఒ

సమావేశంలో మాట్లడుతున్న ఎంపిడిఓ విజయభాస్కర్

**బుక్కరాయసముద్రం మే 24 ప్రభాతవార్త**

జాతీయ ఉపాది హమిలో జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి ఉపాది కల్పించాలని ఎంపిడిఓ విజయభాస్కర్ అన్నారు. బుదవారం ఎంపీడిఓ కార్యాలయంలోని తన చాంబర్‌నందు హౌసింగ్ సిబ్బందితో జగనన్న లేఔట్ కాలనిలో హౌసింగ్ సిబ్బందితో సందర్శించారు.జగనన్న కాలనిలోఉన్న ఇళ్ళను త్వౌరగా పూర్తిచేయాలన్నారు.అనంతరం ఉపాదిహామి పనులు గురించి చర్చించారు.ఉపాది పనులు పారదర్శంకంగా ఉండాలన్నారు. సంబందిత సిబ్బంది ఉపాదిపనులు నాణ్యతగా ఉండాలన్నారు.జాబ్‌కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి పనులు కల్పిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ సిబ్బంది,ఉపాదిహామి సిబ్బంది తదితిరులు పాల్గొన్నారు.

## అనంతపురం క్రికెట్ లీగ్ త్వరలో ప్రారంభం

- సెక్రటరీ మధు ఆచారి

**అనంతపురం,క్లాక్‌టవర్ మే 24,ప్రభాతవార్త**

అనంతపురం జిల్లా క్రికెట్ ఏసీఎల్ ను త్వరలో ప్రారంభిస్తున్నామని సెక్రటరి మధు ఆచారి తెలిపారు.జిల్లా స్థాయిలో వారి ప్రతిభను పంచుకోవడానికి మరియు ప్రదర్శించడానికి ప్లాట్‌ఫారమ్‌ను రూపొందించడానికి నిర్వహిస్తున్నమన్నారు. 2023-24 సీజన్ కోసం మేము హైస్కూల్ బాయ్స్ క్రికెట్ టోర్నమెంట్,హైస్కూల్ గర్ల్స్ క్రికెట్ టోర్నమెంట్,కార్పొరేట్ టోర్నమెంట్,ఓపెన్ టీ-20 క్రికెట్ టోర్నమెంట్,ఇంటర్ మరియు డిగ్రీ టోర్నమెంట్‌లను త్వరలో నిర్వహిస్తామని,వాటి వివరాలు తరువాత తెలియజేస్తామన్నారు.ప్రస్తుతం జూన్ నెలలో అనంతపురం క్రికెట్ లీగ్ (ఏసీఎల్) ఫర్ మెన్ నిర్వహిస్తున్నమన్నారు.

**నియమ,నిబంధనలు:** అనంతపురం జిల్లా వాసి అయి ఉండాలి.జిల్లా మరియు యూనివర్సిటికి ప్రాతినిథ్యం వహించిన క్రీడాకారులు ఆడేందుకు అర్హులు.16 మరియు అంతకంటే ఎక్కువ నుండి 30 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్నవారు పాల్గొనడానికి అర్హులు.ఆసక్తి గల క్రీడాకారులు తమ పేర్లను 30 మే 2023లోగా నమోదు చేసుకోవాలని సెక్రటరీ మధు ఆచారి తెలిపారు.సంప్రదించవలసిన నెంబర్: 9866157250

## మడుగులో పడి విద్యార్థిని మృతి

**ఓబుళదేవరచెరువు, మే 24, ప్రభాతవార్త**



బాలిక మృతదేహంను సందర్శిస్తున్న మాజీ మంత్రి పల్లె

మండల పరిధిలోని మిట్టపల్లిలో విద్యార్థినీ అఫ్రిన్(16) ప్రమాదవ శాత్తు మడుగులోపడి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. బంధువులు, గ్రామస్తులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మిట్టపల్లి గ్రామానికి చెందిన రాజు సాహెబ్, ఇమాంబి దంపతుల కుమార్తె అఫ్రిన్‌తో పాటు బెంగుళూరు నుండి ఒక కార్యక్రమం నిమిత్తం గత రెండు రోజుల క్రితం వారు మిట్టపల్లికి వచ్చారు. కాగా బుధవారం బాలిక తన కుటుంబ సభ్యులతో బట్టలు ఉతకడానికని వెళ్ళి లోతుగా ఉన్న మడుగులోకి పడి చనిపోయినట్లు గ్రామస్తులు తెలియజేశారు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాలిక మృతి చెందిన విషయం తెలుసుకున్న మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని బాలిక తల్లిదండ్రులను ఓదార్చి ఆర్థిక సహాయం అందించారు.

## కన్నడ రక్షణ యువ వేదికచే సామూహిక వివాహాలు



కన్నడ రక్షణ యువ వేదిక ఆధ్వర్యంలో సామూహిక వివాహాలు జరిగినప్పటి దృశ్యం

**బళ్లారి, మే24, ప్రభాతవార్త**

తాలూకాలోని సిరివార గ్రామం సమీపంలోని శ్రీ అమరేశ్వర దేవస్థానంలో బుధవారం తెల్లవారుజామున బ్రహ్మ మూర్తంలో 5 గంటల నుంచి 6 గంటల వరకు 19 యువ జంటలకు సామూహిక వివాహాలు జరిగాయి. కన్నడ రక్షణ యువవేదిక 16వ వార్షికోత్సవం సందర్భంగా ఈ వివాహాలు జరిపినట్లు యువ వేదిక జిల్లా అధ్యక్షుడు మునిస్వామి కప్పగల్ తెలిపారు. గత 16 సంవత్సరాలుగా తమ వేదిక ఆధ్వర్యంలో ఉచిత సామూహిక వివాహాలు నిర్వహిస్తున్నట్లు, ఈ సంవత్సరం 19 జంటలకు వివాహాలు జరిపినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంలో వేదిక కార్యదర్శి శివశంకర్‌రెడ్డి, శంకర్, కె.క్రిష్ణమూర్తి, పరశురామ్, కోరి బసవ, శివరామ్, బలగుడ్డ హొన్నూరప్ప, హొన్నళ్లి మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూహక్కు, భూ రక్షా పథకం రీసర్వే

**యాడికి, మే 24 ప్రభాతవార్త**

మండలంలోని 11 గ్రామాల్లో గురువారం నుండి వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష పథకం రీ సర్వే నిర్వహించనున్నట్లు బుధవారం తహశీల్దార్ అలెగ్జాండర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా గ్రామ సభలు జరపనున్నట్లు ఆయన తెలిపారు. ఈ గ్రామసభలను యాడికి మండలంలోని ప్రజాప్రతినిధులు, రైతులు, ప్రజలు, సంబంధిత శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరై రీ సర్వే విజయవంతం కావడానికి సహాయ సహకారాలు అందించాలని తహశీల్దార్ కోరారు.

04ATP13_04ATP13.qxd 24-05-2023 PM 10:38 Page 1



# ప్రజలకు ప్రభుత్వానికి వారధులే వాలెంటీర్లు

**- రాష్ట్ర సంక్షేమ సారధులు వాలెంటీర్లే.. ! - నగర పంచాయితీ పరిధిలో 131 మంది వాలెంటీర్లకు నగదు పురస్కారాలు - లంచాలు, వివక్ష లేని వాలెంటీర్ వ్యవస్థపై చంద్రబాబుకు కడుపుమంట - వాలెంటీర్లకు వందనం కార్యక్రమంలో మాలగుండ్ల శంకర్ నారాయణ**



మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకర్‌నారాయణ



అవార్డు గ్రహీతలతో ఎమ్మెల్యే తదితరులు

**పెనుకొండ, మే 24 ప్రభాతవార్త**

ప్రజలకు ప్రభుత్వానికి వారధినే వాలెంటీర్లని వినుకొండ ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్‌నారాయణ అన్నారు. బుధవారం పెనుకొండ నగర పంచాయితీ పరిధిలోని 131 మంది వాలెంటీర్లకు సత్కార సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నగర పంచాయితీ చైర్మన్ ఉమర్ ఫరూక్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వాలెంటీర్లే రాష్ట్రానికి నిజమైన సంక్షేమ సారధులన్నారు. ప్రభుత్వం తలచిన మంచిని ప్రతి గడపకు వాస్తవ రూపంలో తీసుకెళ్లి ఆప్యాయంగా లబ్దిదారులకు చేరుస్తున్న వాలెంటీర్లకు నా అభినందనలు అన్నారు. లంచాలు, వివక్ష లేని వాలంటీర్ వ్యవస్థ అన్నారు. ప్రజలకు మంచి చేయడం కోసం అడుగులు వేస్తున్న వాలెంటీర్లే జగన్ సైన్యమని గర్వంగా ఉందన్నారు. ఒకటో తేదిన సూర్యోదయానికి ముందే వృద్ధుల గడపకు పెన్షన్ కానుక ఇవ్వడంతోపాటు ప్రతి ప్రభుత్వ పథకాన్ని లంచాలు, వివక్ష లేకుండా లబ్దిదారులకు చేరుస్తూ వారి కళ్లలో ఆనందం నింపుతున్న వాలెంటీర్ల సేవలు అద్భుతమని ఎమ్మెల్యే కొనియాడారు. గత ప్రభుత్వంలో జన్మభూమి కమిటీల పేరుతో జరనిగిన దోపిడి.. నేడు ఎవరి సహకారం లేకుండా ప్రజలకు అందుతున్న సంక్షేమ లబ్ధికి మధ్య తేడాను వివరిచాలని సూచించారు.

**వాలెంటీర్ వ్యవస్థే జగన్ మహా సైన్యం.. :** ప్రజలకు మంచి చేస్తున్న ప్రభుత్వానికి ప్రతి ఒక్క విషయంలోనూ తోడుగా నిలుస్తున్న వాలెంటీర్ వ్యవస్తే జగనన్న మహాసైన్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. జన్మభూమి కమిటీలు అరాచకాలు, వివక్షలు ఇక రాష్ట్రంలో ఉండరాదనే లక్ష్యంతోనే వాలెంటీర్ వ్యవస్థను తీసుకొచ్చినట్లు పేర్కొన్నారు. తులసి వనం లాంటి వాలెంటీర్ వ్యవస్థను మరింత ప్రతిష్టాత్మకంగా మార్చ గలిగే శక్తి మీకే ఉందన్నారు. ఈ ప్రభుత్వంలో వాలెంటీర్లు చేస్తోంది ఒక సేవ అని ఇక్కడ మిమ్మల్ని పలానా పని చేయకూడదు అంటే గట్టిగా సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ పథకాలు, లక్ష్యాలు, సేవల కోసం దన్నుగా నిలబడుతున్న వ్యవస్తే వాలెంటీర్లు అన్నారు.

**వాలెంటీర్లకు వందనం కార్యక్రమం సాగేదిలా.. :** మూడో ఏడాది వాలెంటీర్లకు వందనం కార్యక్రమం కింద సేవావజ్ర, సేవారత్న, సేవామిత్ర అవార్డులతో వాలెంటీర్లను సత్కరించారు. 126 మంది సేవా మిత్ర అవార్డు కింద ఒక్కొక్కరికి రూ.10వేలు నగదు, సర్టిఫికెట్, శాలువా, బ్యాడ్జీతో సత్కరించారు. 5 మందికి సేవా రత్న అవార్డు కింద ఒక్కొక్కరికి రూ.20వేలు నగదు, సర్టిఫికెట్ శాలువా బ్యాడ్జీలతో ఎమ్మెల్యే సత్కరించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ సునీల్‌కుమార్, కోఆప్షన్ సభ్యులు వెంకటరామిరెడ్డి, పార్టీ పట్టణ కన్వీనర్ బోయ నరసింహులు,నాయకులు రామ్మోహన్‌రెడ్డి కౌన్సిలర్లు రఘునాథరెడ్డి, తయూబ్, సద్దాం, బోయబాబు శ్రీరాములు, రామాంజినేయులు, క్రిష్టప్ప, నగర పంచాయితీ, సచివాలయాల సిబ్బంది, వాలెంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ వారధులు వాలంటీర్లు -ఎమ్మెల్యే



సమావేశంలో మాట్లడుతున్న ఎమ్మెల్యే పద్మావతి




సన్మానించిన వాలంటీర్లతో ఎమ్మెల్యే

**బుక్కరాయసముద్రం మే 24ప్రబాతవార్త**

సంక్షేమం కోసం సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన లబ్దిదారులకు అందజేస్తూ ఇటు ప్రభుత్వనికి అటు ప్రజలకు మద్య వాలంటీర్లు సంక్షేమ వారదులుగా పనిచేస్తూ దేశంలో ఆదర్శంగా నిలుస్తున్నారని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అన్నారు. బుదవారం బుక్కరాయసముద్రం మండలం పరిది లోని చెరువుకట్ట కిందున్న షిర్డిసాయి కళ్యాణ మండపంలో వాలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారుమాట్లడుతూ ప్రభుత్వం ప్రతి 50 ఇళ్లకు ఒక వాలంటీర్లను కేటాయించడం జరిగింది వారి పనితీరు గుర్తించి ప్రభుత్వం సేవామిత్ర,సేవారత్న,పేవావజ్ర పురష్కారాల ను అందించడం జరుగుతుందన్నారు.ఉత్తం సేవలు అందించిన బుక్కరాయసముద్రం 3 సచివాలయంకు చెందిన వాలంటీరు అనీల్‌కుమార్‌కు సేవావజ్ర,చెదుళ్ళ సచివాలయంకు సంబందించి,అమర్‌నాథ్‌రెడ్డి,దూదేకుల గుడుషాబ్, నందిని, అశ్వని తదితరులకు అవార్డును ఎమ్మెల్యే అందజేశారు.టిడిపి ప్రభుత్వం వచ్చాక వాలంటీర్ల వ్యవస్థను తీసేస్తామని చంద్రబాబునాయుడు అంటున్నారు.అలాంటి టిడిపి పార్టీకి ప్రజలు మరో సారి ఓట్లరూపంలో బుద్దిచెబుతారన్నారు. ప్రజలకు ఇచ్చిన మాటప్రకారం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు నాలుగేళ్ళలో 98.5శాతం నెరవేర్చారన్నారు.గత టిడిపి పరిపాలనలో చంద్రబాబునాయుడు చేసిన గ్రాఫిక్స్ పరిపాలన అని జగనన్న చేస్తున్న పరిపాలన రియల్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు వైసిపి జిల్లా అధ్యక్షులు పై లా నరసింహయ్య, మండల ఇన్‌చార్జి ఆలూరి రమణరెడ్డి,ఎపీపీ సునీత,జడ్పిటీసీ నీలం భాస్కర్,బుక్కరాయసముద్రం సర్పంచు పార్వతి,వైస్‌ఎంపీపీలు రామ్‌గోపాల్ 1,సాకే విజయలక్ష్మి 2,వైస్ సర్పంచు వరలక్ష్మి,సింగిల్ విండో అధ్యక్షులు వెంకటరెడ్డి,మండల జెసీఎస్ కన్వీనర్ పసులూరు బయపరెడ్డి,మండల కన్వీనర్ నరేష్, వైసిపి నాయకులు ముత్యాలుశీనా,పూలనారాయణస్వామి, పురుషోత్తం,పెద్దకొండయ్య,బుల్లే నారాయణస్వామి, ముసలన్న, సాకేలక్ష్మినారాయణ, రంగా(రాయల్),చెదుళ్ళ సర్పంచు శ్రీనివాసురెడ్డి, జంతులూరు రామ్మోహన్‌రెడ్డి, గంగరాజు, నాగరాజు,డీలరు భాస్కర్,ప్రసాద్, సత్తి,రాజరెడ్డి,తోపాటు పలువురు నాయకులు, కార్యకర్తలు, వాలంటీర్లు,తదితిరులు పాల్గొన్నారు.

# కీలక దశకు చేరుకున్న రాప్తాడు-ధర్మవరం సూపర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్

**- మండలాల్లో క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్న పోటీలు**
**- 6వ రోజు పోటీలను ప్రారంభించిన మాజీ మ ంత్రి పరిటాల సునీత**
**- క్రీడాకారులకు ఆల్‌ది బెస్ట్ చెప్పిన సునీత**



మ్యాచ్‌ను ప్రారంభిస్తున్న మాజీ మంత్రి పరిటాల సునీత



**అనంతపురం, మే 24 ప్రభాతవార్త బ్యూరో**

పరిటాల రవీంద్ర మెంమోరియల్ ట్రస్ట ఆధ్వర్యంలోజరుగుతున్న రాప్తాడం-ధర్మవరం సూపర్‌లీగ్ మెగా క్రికెట్ టోర్నమెంట్ కీలక దశకు చేరుకుంది. గత ఆరు రోజులుగా జరుగుతున్న మ్యాచ్‌లు మండలాల్లో క్వార్టర్ ఫైనల్ దశకు చేరుకున్నాయి. వివిధ గ్రామాల నుంచి జట్లు ఉత్సాహంగా పోటీలలో పాల్గొంటున్నాయి. కనగానపల్లి మండలంలో 6వ రోజు మ్యాచ్‌లను ముత్తవకుంట్ల గ్రామంలో మాజీ మంత్రి పరిటాల సునీత వీక్షించారు. కనగానపల్లి-తగరకుంట జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌ను టాస్ వేసి ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం కాసేపు బ్యాట్ పట్టుకుని, సందడి చేశారు. అనంతరం క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ.. గ్రామాల్లో ఉన్న క్రీడాకారులను ప్రోత్సహించేందుకు చేస్తున్న చిరు ప్రయత్నమే ఈ పోటీలన్నారు.

# ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



పునఃప్రారంభోత్సవ కార్యక్రమంలోపాల్గొన్న ఎమ్మెల్యే

**కదిరి, మే 24 ప్రభాతవార్త**

రూరల్ మండల పరిధిలోని వై.కొత్తపల్లి సమీపంలో శ్రీ గణపతి చౌడేశ్వరి దేవి పోతుల రాజు దేవస్థానం పునఃప్రారంభోత్సవంలో బుధవారం ఎమ్మెల్యే డా.పివి సిద్దారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలో్ల పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవిచాలని ప్రార్థించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకలకు హాజరైన జేసి దివాకర్‌రెడ్డి



నూతన వధు వరులతో జెసి తదితరులు



మాట్లాడుతున్న జెసి దివాకర్‌రెడ్డి

**కళ్యాణదుర్గం టౌన్, మే 24 ప్రభాతవార్త**

మున్సిపాలిటీ పరిధిలోని తేదేపా నాయకుడు జయం పురుషోత్తం ఆహ్వానం మేరకు ఆయన కుమార్తె సంగీత వెడ్స్ షణ్ముఖనాథ్ వివాహ వేడుకల్లో కళ్యాణదుర్గం మార్కెట్ యార్డులో మాజీ మంత్రి జేసి దివాకర్‌రెడ్డితోపాటు కళ్యాణదుర్గం నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జ్ మాదినేని ఉమా మహేశ్వరనాయుడు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శుభకార్యానికి హాజరైన ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి



శ్రీమంతంలో ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి దంపతులు

**కొత్తచెరువు, మే 24, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన కొత్తచెరువులోని ఎస్ఎల్‌వి ఫంక్షన్ హాలు నందు ఎంపిపి గాయత్రి, రెడ్డప్పరెడ్డిల కుమార్తె ప్రియాంక రెడ్డి శ్రీమంతం కార్యక్రమానికి పుట్టపర్తి శాసన సభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి దంపతులు హాజరైన ఆశీర్వదించారు. ఈ శుభకార్యానికి పుట్టపర్తి, కొత్తచెరువు, బుక్కపట్నం మండలాలకు చెందిన ప్రముఖులు, వైకాపా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# జూన్ 12లోగా నాడు-నేడు పనులు పూర్తి చేయాలి

**- జాతీయ రహదారులకు భూసేకరణ పూర్తి చేయండి**
**- సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్**

**పుట్టపర్తిరూరల్, మే 24, ప్రభాతవార్త**



సమావేశంలో మాట్లాడుతున్న సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్

ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రాధాన్యత కల్పిస్తున్న మనబడి నాడు-నేడు పథకం క్రింద జూన్ 12లోపు నిర్దేశించిన పనులను పూర్తి చేయాలని శ్రీసత్యసాయి జిల్లా సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలు నందు మనబడి నాడు-నేడు పనుల పురోగతిపై పంచాయతీ రాజ్, విద్యాశాఖ, ఆర్‌డబ్ల్యూఎస్, ఇరిగేషన్, పబ్లిక్ హెల్త్ సమగ్రశిక్ష అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో మంజూరైన అదనపు గదులన్నింటిని వెంటనే పూర్తి చేయాలని, రెండు రోజుల్లోగా ఆయా మండలాలకు సరఫరా జరిగే విధంగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. పనుల నాణ్యతో రాజీపడవద్దని, ముఖ్యంగా ఇంజనీరింగ్ అధికారులుపాఠశాలల సుందరీకరణ, మౌళిక వసతుల కల్పన పనులపై దృష్టి పెట్టాలని, జిల్లాలో 740 మరుగుదొడ్ల నిర్మాణాలు మంజూరుకాగా, అందులో 64 మాత్రమే పూర్తయ్యాయని, మేజర్, మైనర్ మరమ్మత్తులను, ఇందులో ఇదివరకే 1402 పనులు మంజూరు కాగా, 176 పూర్తయ్యాయని, ఈ నెల 30లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. 477 వంటగదులు మంజూరుకాగా, అందులో 70 పూర్తయ్యాని, వాటిని జూన్ 5లోగా పూర్తి చేయాలన్నారు. పాఠశాలల్లో విద్యుదీకరణ మరియు ఫ్యాన్‌లు, ట్యూబ్ లైట్లు, ఏర్పాటుకు 757 పనులు మంజూరుకాగా, 78 పూర్తయ్యాయని, మిగిలిన వాటిని ఈ నెల 30లోగా పూర్తి చేయాలన్నారు. అయితే ఎలక్ట్రికల్ వస్తు సామాగ్రి సరఫరా కొరకు ఇండెంట్‌లు ఆయా ఫీల్డ్ ఇంజనీర్లు తమ లాగిన్‌లోనమోదు చేయాలని, మరీ ముఖ్యంగా క్షేత్ర స్థాయి ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు, ఫీల్డ్ ఇంజనీర్లు నిడువులోగా పూర్తయ్యేందుకు కృషి చేయాలన్నారు. పాఠశాలలు పునఃప్రారంభమయ్యే నాటికి పెండింగ్‌లో ఉన్న పనులని ్నంటినీ పూర్తి చేయా లని, అదేశించారు. ఈ సమావేశంలో జిల్లా ఇన్‌చార్జ్ విద్యాశాఖ అధికారి రంగస్వామి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇ రషీద్, పంచాయతీరాజ్ ఎస్ఇ గోపాల్ రెడ్డి, ఇరిగేషన్ డిఇ వెంకటరమణ, పిహెచ్ఇ డిఇ సతీష్ పాల్గొన్నారు.

**జాతీయ రహదారులకు భూ సేకరణ పూర్తి చేయండి:** శ్రీసత్యసాయిజిల్లాలో నిర్మించతలపెట్టిన వివిధ జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్టుల కొరకు సంబంధించిన భూ సేకరణ ప్రక్రియను త్వరితగతిన చేపట్టాలని శ్రీసత్యసాయి జిల్లా సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం పుట్టపర్తి కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో వివిధ జాతీయ రహదారులకు, రైల్వే ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ ప్రక్రియపై సంబంధిత ఆర్‌డిఓలు, తహశీల్దార్‌లతో సంయుక్త కలెక్టర్ సమావేశం నిర్వహించారు. సంబంధిత ప్రాజెక్టులకు సంబంధించి ఎంత మేర భూసేకరణ పూర్తి చేశారు? ఇంకా ఎంత చేయాల్సి ఉంది తదితర విషయాలపై ఆరా తీశారు. ఈ సందర్భగా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ, గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే, కొడికొండచెక్‌పోస్టు-హిందూపురం 544 జాతీయ రహదారి, ఎన్‌హెచ్ 44, ఇతర రహదారులకు పలు రైల్వే ప్రాజెక్టులకు సంబంధించి భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రతి ఒక్క ప్రాజెక్టును సకాలంలో పూర్తి చేసేలా భూ సేకరణ చేపట్టాలని, ఇందు కోసం అధికారులు అన్ని విధాల చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈసమావేశంలో ఆర్‌డిఓ భాగ్యరేఖ, కదిరి ఆర్‌డిఓరాఘవేంద్ర, కలెక్టరేట్ సూపరింటెండెంట్ బాలాజీ, ఎన్‌హెచ్‌హైవే అధికారులు, ఆయా మండలాల తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# నిధులు కేంద్రానివి..ప్రచారం, ఆర్భాటం జగన్‌ది..!

**- రాష్ట్రంలో పాడైన ఒక్క రోడ్డు వేసుకునే శక్తి జగన్‌కు లేదు - సచివాలయాలు, ఆర్బీకేలు ప్రజల దోపిడీ కేంద్రాలుగా మారాయి - అమరావతిలో ప్రజల అభీష్టం మేరకు అభివృద్ధి జరుగడంలేదు - బీజేపీ జిల్లా కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు**



కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు



హాజరైన పార్టీ నాయకులు కార్యకర్తలు

**ఉరవకొండ, మే 24 ప్రభాతవార్త**

రాష్ట్రంలో అమలు జరుగుతున్న ప్రతి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిధులు ఇస్తుంటే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ తానేదో చేస్తున్నట్లు తన స్టిక్కర్లు వేసుకొంటూ ఆర్భాటం చేస్తున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు విమర్శించారు. బీజేపీ జిల్లా కార్యవర్గ సమావేశం బుధవారం ఉరవకొండ పట్టణంలోని జాతీయ రహదారి పక్కనగల దేవాంగ కళ్యాణ మండపంలో పార్టీ జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు అధ్యక్షతన జరుగగా ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సోము వీర్రాజు మాట్లాడుతూ రాష్ట్రంలో భారీ వర్షాలు, ప్రకృతి వైపరిత్యాల కారణంగా పాడైన ఒక్క రోడ్డు బాగు చేసుకునే శక్తి జగన్‌కు లేదన్నారు. తన మానస పుత్రికలని రాష్ట్రంలో తీసుకొచ్చిన గ్రామ, వార్డు సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాల ద్వారా ప్రజలు, రైతులకు ఒరిగిందేమీ లేదని అవి దోపిడి కేంద్రాలుగా మారాయని విమర్శించారు. రాష్ట్ర రాజధాని అమరావతిని భ్రష్టుపట్టించిన జగన్ ప్రజల అభీష్టం మేరకు అక్కడ అభివృద్ధి చేయకుండా విమర్శలు, గొడవలకు అమరావతిని కేంద్ర బింధువు చేశాడన్నారు. బీసీ కార్పొరేషన్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు ఏం చేసిందో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బీసీ కులాల కార్పొరేషన్లకు ప్రభుత్వం విడుదల చేసిన నిధుల కేటాయింపులెంతో చెప్పాలన్నారు. బీసీ స్టడీ సర్కిల్ ద్వారా బీసీ విద్యార్థులకు చేకూరిన లబ్ది ఎంతవరకు అన్న విషయం ప్రభుత్వం చెప్పగలదా అని ప్రశ్నించారు. గడిచిన 9 సంవత్సరాల కాలంలో కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పేదలకు, రైతులకు ఇచ్చిన చేయూత, ఆహార భద్రత, ముద్రా యోజన, జాతీయ రహదారుల అభివృద్ధి, గ్రామీణ, రాష్ట్ర రహదారులకు నిధులు, కేంద్ర ప్రభుత్వ సంస్థలు, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కల్పన, మహిళలకు సాయం, స్వచ్ఛభారత్, విమానయానం, ఓడరేవులు, నౌకాశ్రయాలు, సమగ్ర శిక్ష అభియాన్, స్మార్ట్ సిటీలు, పట్టణాల అభివృద్ధి కోసం అమృత్, గిరిజనులకు, మత్స్యకారులకు, అల్ప సంఖ్యాక వర్గాలకు, ప్రధాన మంత్రి జన్‌ధన్ యోజన, విద్యుత్ రంగం, ప్రధాన మంత్రి స్వానిధి పథకాల గూర్చి వాటివల్ల రాష్ట్రానికి చేకూరిన ప్రయోజనాలను కూలంకుశంగా వివరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి చిరంజీవిరెడ్డి, జిల్లా ఇంచార్జ్ శ్రీనాథ్‌రెడ్డి, కర్నూల్ జిల్లా ఇంచార్జ్ అంకాల్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లలిత్‌కుమార్, లీగల్‌సెల్ రాష్ట్ర అధ్యక్షులు ప్రతాప్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లారెడ్డి, ఉపాధ్యక్షులు కొనకొండ్ల రాజేష్, అసెంబ్లీ కన్వీనర్ నిరంజన్‌గుప్త, జిల్లా నాయకులు మాదినేని లక్ష్మినారాయణ, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్‌బాబు, జిల్లా నాయకులు సూర్యప్రకాష్, రామాంజినేయులు, ఉరవకొండ నాయకులు బాలు, ధనుంజయ, సిద్దప్ప, హరిచౌదరి, అమరేష్ తదితరులు పాల్గొన్నారు.

# హామీలను నెరవేరుస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ - ఎమ్మెల్యే



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ పివి.సిద్దారెడ్డి

**కదిరి, మే 24 ప్రభాతవార్త**

పాదయాత్రలో ప్రజలకు ఇచ్చినహామీలను అధికారం లోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నెరవేరుస్తున్నారని ఎమ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డి పేర్కొన్నారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని మైనార్టీ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన వాలెంటీర్లకు వందనం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలోఆయన మాట్లాడుతూ.. అర్హులైనలబ్దిదారులకు నేరుగా సంక్షేమ పథకాలు అందజేస్తున్న ఘనత వైకాపా ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ప్రజలు ఇబ్బందులుపడకూడదన్న ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయ, వాలెంటరీవ్యవస్థను తీసుకొచ్చారన్నారు. బాధ్యతగా విధులునిర్వహిస్తూ ప్రతిభ కనబర్చిన వాలెంటీర్లను గుర్తించి అవార్డులతో సత్కరిస్తున్నామ న్నారు. ప్రజలకు మరింత సేవ చేయాలని వారికి సూచిస్తున్నామన్నారు. అంతకు ముందు వాలెంటర్లను ఎమ్మెల్యే ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పరికి నజిమున్నీసా సాధిక్, వైస్ చైర్మన్‌లు గంగాదేవి, రాజశేఖర్‌రెడ్డి, కౌన్సిలర్లు, వాలెంటీర్లు పాల్గొన్నారు.

# జగనన్నతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం - ఎమ్మెల్యే



వృద్ధురాలితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పెద్దారెడ్డి

**తాడిపత్రిరూరల్, మే 24 ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి జగనన్నతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పేర్కొన్నారు. ఎమ్మెల్యే చేపట్టిన మూడవ విడత ప్రజా సంక్షేమయాత్ర బుధవారం 9వ రోజుకు చేరుకుంది. ఇందులో భాగంగా మండలంలోని గన్నెవారిపల్లి పంచాయతీ పరిధిలోని ఆర్డీటి కాలనీ నుండి ప్రారంభమైన ప్రజాసంక్షేమయాత్ర కొనగుంటపల్లి, దిగువపల్లి గ్రామాల మీదుగా ఎగువపల్లికి వరకు కొనసాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం నవరత్నాల ద్వారా అర్హులైన వారందరికి ఇళ్లు, ఫించన్లు, రేషన్‌కార్డు తదితర సంక్షేమపథకాలను అందిస్తోందన్నారు. వాలంటీర్లు ఆయా గృహాల వద్దకు వచ్చి గృహాల్లో అర్హత వున్న వారిని గుర్తించి వారికి పథకాలను అందిస్తారన్నారు. అదేవిధంగా ప్రభుత్వం నుండి ప్రజలకు అందుతున్న పథకాలు, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని వివరించడంతో పాటు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఏ సమస్య వున్నా అధికారులకు తెలియచేసినా, తమకు తెలియచేసినా వెంటనే పరిష్కరించేలా చర్యలు చేపడతామని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# సీఎం జగన్‌తో వైసిపినేత ఆలూరు సాంబశివారెడ్డి భేటి

**అనంతపురం, మే 24 ప్రభాతవార్త బ్యూరో**

జగనన్న విద్యాదీవెన కార్యక్రమంలో భాగంగా తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరులో బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో అనంతపురం వైసీపీ నేత, రాష్ట్ర విద్యాసలహాదారుడు ఆలూరుసాంబశివారెడ్డి కలిసినప్పటి చిత్రం.

సీఎం జగన్‌తో వైసిపినేత ఆలూరు సాంబశివారెడ్డి

# నగరంలో నడిమి వంక పనులు పరిశీలించిన జిల్లా కలెక్టర్

**అనంతపురం, మే 24 ప్రభాతవార్త బ్యూరో**

అనంతపురం నగరంలో నడిమి వంకపై నిర్మాణం పనులను, నడిమి వంక ఆక్రమరణలను బుధవారం జిల్లా కలెక్టర్ గౌతమి పరిశీలించా రు. నడిమివంక నిర్మాణం పనులపై అధికారులు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఆర్‌డిఓ మధుసూదన్, ఎమ్మార్వో, నేషనల్ హైవే అధికారులు పాల్గొన్నారు.



నగరంలో నడిమి వంక పనులను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్